సాక్షి 24|7
జనగామ

మంగళవారం 29-8-2017

కేయూలో 'న్యాక్' పర్యటన

- వివిధ విభాగాలను పరిశీలించిన పీర్ కమిటీ సభ్యులు
- ఎస్‌సీ గౌతమ్ నేతృత్వంలో మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన వీసీ సాయన్న

- వివరాలు 10లో



- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దుకు పోరుబాట
- దశాల వారీ ఆందోళనకు ఉద్యోగుల సిద్ధం
- ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం
- 30న బైక్ ర్యాలీ.. సెప్టెంబర్ 1న నిరసన
- బైక్ ర్యాలీకి రాష్ట్ర నాయకుల రాక

పోరుబాట ఇలా..

ఆగస్టు 30 : ఎంజీఎం జంక్షన్ నుంచి అర్బన్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ.

సెప్టెంబర్1 : అన్ని మండల, డివిజన్, జిల్లా కేంద్రాల తోపాటు కలెక్టరేట్‌లో ఉద్యోగులు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందిస్తారు.

2016 సెప్టెంబర్ 1న నిరసన తెలుపుతున్న ఉద్యోగులు (ఫైల్)



డీ సీపీఎస్



హన్మకొండ అర్బన్: ఉద్యోగుల మెడపై కత్తిలా వేలాడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఉద్యోగులు పోరుబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు, వినతిపత్రాల అందజేత కొనసాగుతుండగా.. ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు వారు సమాయత్తమయ్యారు. టీఎన్జీఓస్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల రాష్ట్ర జేఏసీ ఈ పోరాటంలో పెద్దన్న పాత్ర పోషిస్తోంది. ఈ క్రమంలో దాని అనుబంధ ఉద్యోగ సంఘాలు, ఉద్యోగులు కదం తొక్కేందుకు సై అంటున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం చేపట్టారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలోఉద్యోగ సంఘాల నేతలు.. సీఎస్‌ను కలిసి వినతిపత్రాలు

- మిగతా 2లో

హైదరాబాద్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు(ఫైల్)



మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ, ఈఈ



నూతన కలెక్టరేట్‌కు మ్యాప్ సిద్ధం

- భవన నిర్మాణానికి రూ.35 కోట్లు మంజూరు
- కలెక్టర్, జేసీ, అధికారుల క్వార్టర్లకు మరో రూ.5 కోట్లు
- ఆర్‌అండ్‌బీ ఈఈతో చర్చలు జరిపిన కలెక్టర్

జనగామ: జనగామ జిల్లా నూతన కలెక్టరేట్ భవన నిర్మాణానికి మ్యాప్ ఖరారు చేశారు. సూర్యాపేట రహదారిలోని ఏసిరెడ్డినగర్‌లో కలెక్టరేట్ సముదాయంతోపాటు ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, అధికారుల క్వార్టర్లను నిర్మించనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.40 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో కలెక్టర్, జేసీ, అధికారుల క్వార్టర్ల నిర్మాణం కోసం

- మిగతా 2లో

రైతు సమితులు

- సెప్టెంబర్ 9లోగా ఏర్పాటు చేయాలి
- డిప్యూటీ సీఎం కడియం, మంత్రి చందూలాల్‌కు బాధ్యతలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6,27,415 మంది రైతులు
- రేపు హన్మకొండ, 31న హైదరాబాద్‌లో వ్యవసాయ అధికారులతో సమావేశం
- ఇప్పటినుంచే పావులు కదుపుతున్న అధికార పార్టీ నాయకులు



సాక్షి, వరంగల్ రూరల్: రైతులకు సంబంధించి భూ సమస్యలు, గిట్టుబాటు ధర, ఆర్థిక సాయం, ఇతర సమస్యలకు పరిష్కారం చూపాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం రైతు సమన్వయ సమితులకు శ్రీకారం చుట్టింది. సెప్టెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు వాటికి సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ సైతం ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు గ్రామ స్థాయిలో అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. ఇందులో భాగంగా బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులతో హన్మకొండలోని నందనా గార్డెన్‌లో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి సమావేశం నిర్వహించనున్నారు. 31న హైదరాబాద్

- మిగతా 2లో

రెండు గ్రామాలకు ఒక నర్సరీ

- వచ్చే ఏడాది హరితహారానికి కోటి మొక్కల పెంపకం
- కలెక్టర్ శ్రీదేవసేన

- వివరాలు 7లో

నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

- అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు
- పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

- వివరాలు 16లో

భర్త పింఛన్ కోసం పోరాటం..

- కూతురి సాయంతో కలెక్టరేట్‌కు వచ్చిన వృద్ధురాలు
- పింఛన్ అందించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం



కూతురు, అల్లుడితో కలెక్టరేట్‌కు వచ్చిన సుశీల

జనగామ: రజాకార్లపై వీరోచితంగా పోరాటం చేసిన ఉద్యమ వీరుడి సతీమణి అన్నమో రామచంద్రా అంటూ గోస పడుతోంది. 'సారూ.. భర్త పింఛన్ ఇప్పించండి' అంటూ ఏడేళ్లుగా పోరాటం చేస్తున్నా ఒక్కరూ కనికరించడంలేదు. జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన వృద్ధురాలు పొత్కనూరి సుశీల నడవలేని, మాట్లాడలేని స్థితిలో సోమవారం తన కూతురి సాయంతో కలెక్టర్ శ్రీ దేవసేనను కలిసేందుకు వచ్చింది. చీటకోడూరు గ్రామానికి చెందిన పొత్కనూరి నారాయణ రజాకార్లను తరిమికొట్టాడు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల సంరక్షణ కోసం ఆహోరాత్రులు ఉద్యమంలో పని చేశాడు. నిజాం నవాబు నుంచి తెలంగాణ భారతదేశంలో విలీనమైన తర్వాత నారాయణ ధైర్య సాహసాలను కేంద్రం గుర్తించి స్వాతంత్ర్య సమర యోధులకు అందించే పింఛను మంజూరు చేసింది. తీవ్ర అనారోగ్యంతో ఏడేళ్ల క్రితం నారాయణ మృతి చెందడంతో ప్రభుత్వం పింఛన్‌ను నిలుపుదల చేసింది. 'అయ్యో సారూ.. ఆయన భార్యను బతికే ఉన్నాను.. నా పెనిమిటికి వచ్చే డబ్బులు ఇప్పించండి' అంటూ అధికారుల కాళ్లవేళ్లా పడ్డా.. వారు కనికరించలేదు. నాటి నుంచి నేటి వరకు ఆమె పింఛను కోసం ఎదురు చూస్తూనే ఉంది. వృద్ధాప్య పింఛన్ కింద రూ.వెయ్యి అందిస్తూ అధికారులు చేతులు దులుపుకున్నారు. అయితే ఆ వృద్ధురాలిని చూసి చలించిపోయిన కలెక్టర్ పింఛన్‌కు సంబంధించిన ఫైల్‌ను పూర్తి చేసి తనకు అందించాలని అధికారులను ఆదేశించారు.



కన్నీటి పర్యంతమవుతున్న వృద్ధురాలు

నూతన కలెక్టరేట్‌కు మ్యాప్ సిద్ధం

▶మొదటిపేజీ తరువాయి

రూ.5 కోట్లు ఖర్చు చేయనున్నారు. కలెక్టర్ కార్యాలయ సముదాయంలో సోమవారం ఆర్‌అండ్‌బీ ఈఈ నాగేందర్‌రావుతో కలెక్టర్ శ్రీ దేవసేన నూతన భవన నిర్మాణం కోసం ఖరారు చేసిన మ్యాప్‌ను పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ శాఖల కార్యాలయాలు, అధికారుల క్వార్టర్లు ఎక్కడెక్కడ నిర్మించాలనే దానిపై మ్యాప్‌లో పొందు పరిచారు. పనులు ప్రారంభించి త్వరితగతిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆమె వెంట జేసీ వన జాదేవి, డీఆర్డీఓ మేకల జయచంద్రారెడ్డి, ఏఈ రవీందర్ ఉన్నారు.

'ఢీ'పీఎస్..

▶మొదటిపేజీ తరువాయి

అందజేశారు. తదుపరి కార్యాచరణలో భాగంగా జిల్లాల్లో బైక్ ర్యాలీలు, నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు.

సీపీఎస్ పరిధిలోకి 12 వేల మందికి పైగా..

కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం సీపీఎస్‌పై 2004 సెప్టెంబర్ ఒకటిన అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్కారు 653, 654, 655 జీఓలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం 2004 సెప్టెంబర్ ఒకటి తర్వాత ఉద్యోగాల్లో చేరిన ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తించదు. వీరందరూ కొత్తగా రూపొందించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం/ పరిధిలోకి వస్తారు. అయితే.. ఈ విధానంలో తమకు ఏమాత్రం రక్షణ లేదని, కనీస సదుపాయాలు లేవని, ఎవరైనా ఉద్యోగి మరణించినా సదరు కుటుంబానికి పెన్షన్ కూడా వచ్చే పరిస్థితి లేదని ఉద్యోగులు వ్యతిరేకించారు. ఈ స్కీంపై అప్పటి నుంచీ వ్యతిరేకత కొనసాగుతూనే ఉంది. అయితే సీపీఎస్ పరిధిలోకి వచ్చే ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండడంతో ఈ సమస్యపై ఎవరూ పెద్దగా స్పందించలేదు. 2004 సెప్టెంబర్ తర్వాత జరిగిన నియామకాల్లో ఎక్కువ పోలీస్, టీచర్ పోస్టులే ఉన్నాయి. అటెండర్ నుంచి డిప్యూటి కలెక్టర్ వరకు అందరూ సీపీఎస్ పరిధిలోని ఉద్యోగులే అయ్యారు. రానురాను కొత్తగా వచ్చే ఉద్యోగుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల సంఖ్య 12 వేలకు పైగా ఉన్నట్లు అంచనా.

ఐదు జిల్లాల్లో ఉద్యోగుల వివరాలు

జిల్లా	మొత్తం ఉద్యోగులు	సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగులు
వరంగల్ అర్బన్	13,047	5,256
వరంగల్ రూరల్	8,500	3,026
జనగామ	4,510	1,502
మహబూబాబాద్	6,080	2,013
జయశంకర్	4,123	1,140
మొత్తం	36,260	12,937

ఉమశమనమైనా కలిగించరూ..

ఉమ్మడి రాష్ట్రంలో సీపీఎస్‌పై ఇచ్చిన ఉత్తర్వులను పూర్తి స్థాయిలో మార్చడం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. అయితే రాష్ట్ర పరిధిలో అవకాశం ఉన్నంత వరకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేపట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన మూడు జీఓల్లో ఒకటైన 653ను రద్దు చేసింది. ఏపీలో ఉద్యోగులకు గ్రాడ్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ వచ్చే విధంగా మార్పులు జరిగాయి. కానీ, కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణలో అది అమలుకు నోచుకోలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని గ్రాడ్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ అమలుకు చర్యలు తీసుకుని కొంత ఉపశమనం కల్గించాలని ఉద్యోగులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు.

ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం

మొదట్లో సంఖ్యా బలం తక్కువ ఉన్నందున సీపీఎస్‌పై పెద్దగా గొంతుక వినిపించలేదు. క్రమంగా దాని పరిధిలోకి వచ్చే వారి సంఖ్య పెరిగింది. టీఎన్జీఓస్ వంటి పెద్ద సంఘాలు సీపీఎస్ పోరు విషయంలో మెతక వైఖరి అవలంబిస్తున్నాయనే ఉద్దేశంతో సీపీఎస్ పరిధిలోకి వచ్చే ఉద్యోగులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో సంఘాలు ఏర్పాటు చేసుకుని పోరు ప్రారంభించారు. కాస్త ఆలస్యంగా అయినా సమస్య తీవ్రతను, తోటి ఉద్యోగుల ఇబ్బందులు గుర్తించిన టీఎన్జీఓస్, ఇతర ప్రధాన సంఘాలు సీపీఎస్‌పై తమ గొంతును పెంచాయి. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి 'సీపీఎస్ అంతం.. ఉద్యోగుల పంతం' అనే నినాదంతో పోరుబాట పట్టాయి. ఉద్యోగులందరినీ ఏకం చేస్తూ జేఏసీగా ఏర్పడి సమరశంఖం పూరించాయి. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకే జిల్లాలు, డివిజన్లు, మండల స్థాయి వరకు సీపీఎస్ పోరు ఊపందుకుంది.

జేఏసీలో ఎన్జీఓలు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ సంఘాలు భాగస్వాములుగా ఉన్నాయి. సీపీఎస్ పోరులో భాగంగా ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించనున్న బైక్ ర్యాలీలో జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీఓస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, టీఎన్జీఓస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్, జేఏసీ జిల్లా చైర్మన్ పరిటాల సుబ్బారావు తదితరులు పాల్గొననున్నారు.

రైతు సమితులు

▶మొదటిపేజీ తరువాయి

రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో డీఏఓ, ఏడీ, ఏఓలతో రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది.

ఇన్‌చార్జులుగా కడియం, చందూలాల్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతు సమన్వయ సమితుల ఏర్పాటును పర్యవేక్షణ బాధ్యతలను డిప్యూటీ సీఎం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, గిరిజన, పర్యాటక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్‌కు సీఎం కేసీఆర్ అప్పగించారు. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం జిల్లాలకు కడియం , మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చందూలాల్ ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తారు.

జిల్లా, మండల, గ్రామ స్థాయి సమితులు

ప్రతి జిల్లాకు జిల్లా, మండల, గ్రామ స్థాయి రైతు సమన్వయ సమితులు ఉంటాయి. జిల్లా సమితిలో 24 మంది సభ్యుల చొప్పున నియమించనున్నారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి 15 మంది సభ్యులతో గ్రామ సమన్వయ సమితిని నియమిస్తారు. సభ్యుల్లో మూడో వంతు మహిళలు ఉండేలా చూస్తారు. ఈ లెక్కన జిల్లా స్థాయిలో ఎనిమిది మంది, గ్రామ స్థాయిలో ఐదుగురు మహిళలు ఉంటారు. రాష్ట్ర స్థాయిలో నోడల్ విభాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ, జిల్లా నోడల్ ఆఫీసర్లుగా కలెక్టర్లు వ్యవహరించనున్నారు.

రైతు సమితులు రానున్న రోజుల్లో కీలకంగా మారనుండటంతో అధికార పార్టీ నాయకులు వాటిపై ఇప్పటి నుంచే దృష్టి కేంద్రీకరించారు. తమకు అనుకూలంగా ఉన్న వారినే రెవెన్యూ గ్రామాల్లో సభ్యులుగా చేర్చుకునేందుకు పావులు కదుపుతున్నారు. జిల్లా, మండల స్థాయిలోనూ తమకు ఉపయోగపడే వారే సభ్యులుగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మేరకు రైతుల వివరాలు తెప్పించుకుంటున్నారు.

జిల్లా పేరు	సాగు విస్తీర్ణం ఎకరాల్లో	రైతులు	రెవెన్యూ గ్రామాలు
జయశంకర్	3,48,660	1,79,132	559
వరంగల్ అర్బన్	1,66,455	67,286	124
వరంగల్ రూరల్	3,11,693	1,33,925	225
మహబూబాబాద్	2,84,877	1,37,626	285
జనగామ	3,24,530	1,09,446	191
మొత్తం	14,36,215	6,27,415	

దివాకర్ ట్రావెల్స్ బస్సు సీజ్

- జనగామ ఆర్టీసీ డిపోకు తరలింపు

జనగామ: పర్మిట్‌ను అతిక్రమించి నడిపిస్తున్న దివాకర్ ట్రావెల్స్ బస్సు సర్వీస్‌ను సీజ్ చేసినట్లు ఎంవీఐ సాయిచరణ్ తెలిపారు. జిల్లా రవాణా అధికారి (డీటీఓ) రమేష్ రాథోడ్ ఆదేశాల మేరకు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావుతో కలిసి వరంగల్-హైదరాబాద్ హైవేపై సోమవారం రాత్రి తనిఖీలను చేపట్టినట్లు పేర్కొన్నారు. కేఏ 01 ఏడీ 6226 నంబర్ గల దివాకర్ ట్రావెల్స్ బస్సు పర్మిట్‌ను అతిక్రమించినట్లు గుర్తించామని తెలిపారు. వరంగల్ నుంచి బెంగళూరుకు బస్సులో ఏడుగురు ప్రయాణికులు వెళ్తున్నారని పేర్కొన్నారు. వారిని ఆర్టీసీ బస్సులో పంపించి, ట్రావెల్స్ బస్సును సీజ్ చేసి జనగామ డిపోకు తరలించామని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్‌పై ప్రత్యేక నిఘా ఉంచామని ఎంవీఐ పేర్కొన్నారు.



అధికారులు సీజ్ చేసిన దివాకర్ ట్రావెల్స్ బస్సు

'ఉత్తమ రైతు'కు కష్టాలు

- మూడెకరాల భూమి కోసం పడిగాపులు
- వారం రోజుల్లో భూమి చూపించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

జనగామ: దేశంలోనే ఉత్తమ రైతుగా గుర్తింపు తెచ్చుకుని.. అమెరికాలో జరిగిన ప్రపంచ సదస్సుకు ఎంపికైన ఓ మహిళా రైతు మూడు ఎకరాల భూమి కోసం పడిగాపులు పడుతోంది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామానికి చెందిన ఉత్తమ మహిళా రైతు దుద్దెడ సుగుణమ్మ కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఉత్తమ రైతుకు అందించే కోటాలో సాగుకు యోగ్యమైన మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని, ఆ భూమి ఇచ్చేలా చూడాలని దరఖాస్తు చేసుకున్నారు. స్పందించిన కలెక్టర్ శ్రీ దేవసేన సుగుణమ్మకు వారం రోజుల్లో మూడు ఎకరాల భూమి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని డీఏఓ వీరూనాయక్, ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి గట్టుమల్లును ఆదేశించారు. అంతకు ముందు జేసీ వనజాదేవి సుగుణమ్మకు చెందిన వివరాలను తెలుసుకుని అధికారులను పురమాయించారు.



కలెక్టర్‌కు మొరపెట్టుకుంటున్న సుగుణమ్మ

తల్లడిల్లిన పసిబాలుడు

- వేడిపాల గిన్నెలో పడి బాలుడికి తీవ్రగాయాలు
- విధుల్లో అంగన్‌వాడీ సిబ్బంది నిర్లక్ష్యం
- ఇద్దరిని విధుల నుంచి తొలగించిన అధికారులు
- దంతాలపల్లి అంగన్‌వాడీ సెంటర్‌–2లో ఘటన



అంగన్‌వాడీ సెంటర్‌–2 భవనం


విచారణ జరుపుతున్న డీడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా


చికిత్స పొందుతున్న ప్రణీత్‌తేజ

అంగన్‌వాడీ కార్యకర్తల నిర్లక్ష్యం ఓ పసి బాలుడిని గాయాల పాల్జేసింది. వేడి పాల గిన్నెలో పడిన అతడు మంటను తాళలేక తల్లడిల్లిపోయాడు. ఓ వైపు బాలుడి తల్లి.. మరోవైపు అమ్మా అంటూ ఆ చిన్నారి చేసిన రోదనలు వైద్య సిబ్బందితో పాటు స్థానికులకు కన్నీళ్లు తెప్పించాయి.

దంతాలపల్లి(డోర్నకల్‌):

వేడిపాల గిన్నెలోపడిన బాలుడు తీవ్ర గాయాలపాలైన సంఘటన మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సెంటర్‌–2లో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన సోమారపు సైదులు, విజయ దంపతుల కుమారుడు ప్రణీత్‌తేజ(4) స్థానిక అంగన్‌వాడీ సెంటర్‌–2లో చదువుతున్నాడు. సెంటర్‌–2లోనే ఉన్న మరో గదిలో అంగన్‌వాడీ 4వ కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. రోజులాగే సోమవారం కూడా ప్రణీత్‌తేజ సెంటర్‌కు వెళ్లాడు. అంగన్‌వాడీ కేంద్రంలో ఇద్దరు కార్యకర్తలు, ఇద్దరు ఆయాలు విధులకు హాజరయ్యారు. వంటగది లోపల పాలను వేడి చేసి గిన్నెను కింద ఉంచారు. ఈ క్రమంలో ప్రణీత్‌తేజతో మరో బాలుడు వంటగదిలోకి వెళ్లాడు. ఇద్దరు సరదాగా నెట్టివేసుకుంటుండగా ప్రణీత్‌తేజ ఒక్కసారిగా సమీపంలోని వేడిపాల గిన్నెలో పడి గాయాలపాలయ్యాడు. అక్కడే ఉన్న టీచర్‌ విజయ గమనించి ఏడుస్తున్న బాలుడిని పక్కకు తీసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లింది. వైద్యాధికారులు అక్షయ్‌కుమార్‌, సీతారామరాజు ప్రథమచికిత్స అందించి బాలుడి శరీరం సుమారు 45 శాతం కాలినట్లు తెలిపారు. మెరుగైన వైద్యం అందించాలని తల్లిదండ్రులకు సూచించడంతో అక్కడి నుంచి బాలుడిని వరంగల్‌ ఎంజీఎంకు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు.

ఇద్దరిని విధుల నుంచి తొలగింపు..

అంగన్‌వాడీ సెంటర్‌లో బాలుడు వేడిపాలలో పడి తీవ్రగాయాలయ్యాయనే సమాచారం తెలిసిన వెంటనే జిల్లా మహిళ శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లెనినా, సీడీపీఓ శిరీష, సూపర్‌వైజర్‌ రమ, సంఘటనా స్థలానికి చేరుకొని ఘటనపై సిబ్బందిని వివరాలడిగి తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్‌ విజయేంద్రబోయి, కలెక్టర్‌ ప్రీతిమీనా ఆదేశాల మేరకు నివేదిక తయారుచేసి సంఘటనకు బాధ్యులుగా చేస్తూ టీచర్‌ సోమారపు విజయ, ఆయా నెమ్మది లక్ష్మిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు. సెంటర్‌–4ను కూడా ఇందులోనే నిర్వహిస్తున్నారని, మిగతా ఇద్దరిపై విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

రైల్వేస్టేషన్‌లో 82 కిలోల గంజాయి పట్టివేత

- నలుగురు ముంబై వాసుల అరెస్ట్‌
- కేసు నమోదు, రిమాండ్‌కు తరలింపు
- గంజాయి విలువ రూ.8లక్షలు

రైల్వేగేట్‌: వరంగల్‌ రైల్వేస్టేషన్‌లో జీఆర్‌పీ పోలీసులు 82 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్నారు. వరంగల్‌ జీఆర్‌పీ సీఐ జూపల్లి వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే డీజీపీ టి.కృష్ణప్రసాద్‌, ఎస్పీ రాజేంద్రప్రసాద్‌, డీఎస్పీ శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు భువనేశ్వర్‌ నుంచి ముంబాయి వెళ్లే కోణార్క్‌ ఎక్స్‌ప్రెస్‌ రైలులో తనిఖీల్లో భాగంగా విజయవాడ నుంచి తనిఖీలు చేస్తుండగా రైలులోని జనరల్‌ భోగీలో ముంబాయి ప్రాంతానికి చెందిన రాణిరాజు నాయుడు(60), రవి మరియప్పన్‌ దేవర్‌(32), ఆర్తి రవి దేవర్‌(28), ప్రతిభారాజు నాయుడు అనే నలుగురు కుటుంబసభ్యులు ఎనిమిది బ్యాగుల్లో అక్రమంగా 82 కిలోల ఎండుగంజాయి తరలిస్తున్నారు. రైలు వరంగల్‌కు రాగానే పట్టుకున్న గంజాయితో పాటు నలుగురు నిందితులను రైల్లోనుంచి దింపినట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.8లక్షలుంటుందని, నిందితులపై 146/2017 యూ/ఎస్‌ 8(సీ) 20(బి) ఆఫ్‌ ఎన్‌డీపీఎస్‌ ఆక్ట్‌ కింది కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. నిందితులు నలుగురు చాలా ఏండ్ల కింద ఆంధ్రా నుంచి వెళ్లి ముంబాయిలో స్థిరపడినట్లు తెలిపారు. జీఆర్‌పీ ఎస్సై ఎస్‌.శ్రీనివాస్‌, సిబ్బంది రాజేందర్‌, సదానందం, చంద్రశేఖర్‌, రియాజుద్దీన్‌లతో పాటు కాజీపేట సిబ్బంది విజయ్‌కుమార్‌, శ్రీనివాస్‌ ఎంతో చాకచక్యంగా గంజాయిని పట్టుకున్నట్లు వివరించారు. సమావేశంలో కాజీపేట జీఆర్‌పీ సీఐ వెంకటేష్‌, ఎస్సైలు ఎస్‌. శ్రీనివాస్‌, పి.శ్రీనివాస్‌, దయాకర్‌, సిబ్బంది డి.రాజేందర్‌, జితేందర్‌రెడ్డి తదితరులున్నారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న జీఆర్‌పీ సీఐ వెంకటరత్నం

సబ్‌ డివిజన్‌ పరిధిలో

669కిలోల గంజాయి స్వాధీనం

రైల్వే సబ్‌ డివిజన్‌ పరిధిలో నెలన్నర వ్యవధిలో మొత్తం 669కిలోల గంజాయిని పట్టుకుని 22 కేసులు నమోదు చేశామని, ఈ దాడులలో 39 మందిని అరెస్ట్‌ చేసినట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు. అలాగే వరంగల్‌ జీఆర్‌పీ పరిధిలో 9కేసులు నమోదు చేసి 18 మందిని అరెస్ట్‌ చేయగా, 368కిలోల గంజాయి పట్టుకున్నట్లు వివరించారు.

నిట్‌ ఫుడ్‌కోర్టులో అగ్నిప్రమాదం

- గ్యాస్‌ లీకేజీతో భారీ మంటలు
- తప్పిన పెనుప్రమాదం


ఎగిసిపడుతున్న మంటలు

కాజీపేట అర్బన్‌: వరంగల్‌ నిట్‌లో సోమవారం ఉదయం ఇనిస్టిట్యూట్‌ ఫుడ్‌ కోర్టు –ఏలో గ్యాస్‌ సిలిండర్‌ పైప్‌ లీకేజీతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. బీటెక్‌ మొదటి సంవత్సరం వెయ్యి మంది విద్యార్థులకు ప్రతిరోజు టిఫిన్‌, భోజనం అందించేందుకు గానూ ప్రైవేట్‌ కాంట్రాక్టర్‌కు టెండర్‌ ద్వారా అప్పగించారు. ఐఎఫ్‌సీ–ఏలోని కిచెన్‌ గదికి అనుసంధానంగా గ్యాస్‌ సిలిండర్లను భద్రపరచి ప్రత్యేక పైప్‌ ద్వారా కిచెన్‌లోనికి గ్యాస్‌ను అందిస్తారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో గ్యాస్‌ పైప్‌లను పరీక్షించకపోవడం, తనిఖీ చేయకపోవడంతో గ్యాస్‌ లీకేజీ జరిగి ఉదయం టిఫిన్‌ చేస్తుండగా ఒక్కసారిగా భారీ మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన ఫుడ్‌కోర్టు సిబ్బంది కాజీపేట పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా కాంట్రాక్టర్లు ఫుడ్‌ కోర్టులోని వస్తువులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రమాదాలను నివారించాలని విద్యార్థులు, సిబ్బంది కోరారు.

దోపిడీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్‌

దొంగిలించిన బంగారు గొలుసు, సెల్‌ఫోన్‌ స్వాధీనం


నిందితుడి అరెస్టు చూపుతున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్‌

కేసముద్రం: రెండు ఇళ్లలో చొరబడిన ఓ వ్యక్తి, ఇంట్లో ఉన్న వారిపై దాడికి పాల్పడి, బంగారు గొలుసు, సెల్‌ఫోన్‌ను దొంగిలించాడు. కాగా, ఆ వ్యక్తిని పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. డీఎస్పీ రాజమహేంద్రనాయక్‌ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన లాకా నరేందర్‌ అనే వ్యక్తి సుతారి మేస్త్రీగా పనిచేస్తున్నాడు. వచ్చిన డబ్బులతో స్నేహితులతో కలిసి జల్సాలకు అలవాటుపడగా డబ్బులు సరిపోకపోవడంతో దొంగతనం చేయడానికి సిద్ధపడ్డాడు. దీంతో ఆగస్టు 6న రాత్రి ఇదే గ్రామానికి చెందిన గంధసిరి విజయ, సతీష్‌లు నిద్రిస్తుండగా వారి ఇంటివెనుక తలుపు తెరిచి నరేందర్‌ లోపలికి ప్రవేశించాడు. విజయ మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని, అక్కడున్న సెల్‌ఫోన్‌ను దొంగిలించే ప్రయత్నంలో మేల్కొన్న కుటుంబసభ్యులు కేకలు పెట్టడంతో వారిని బెదిరించి పరారయ్యాడు. ఈ క్రమంలో బంగారు గొలుసు అక్కడే పడిపోయింది. కొంతసమయం తర్వాత కన్మంతరి సరోజన మరుగుదొడ్డి నుంచి ఇంట్లోకి వెళ్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కునే ప్రయత్నం చేశాడు. దీంతో ఆమె ప్రతిఘటించగా ఆమెను కొట్టి గాయపరిచాడు. ఇంతలో ఆమె భర్త, ఇంటిపక్కనున్న వారు రావడంతో నరేందర్‌ పరారయ్యాడు. ఈ మేరకు గంధసిరి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, పెనుగొండ నుంచి మహబూబాబాద్‌కి వెళ్తున్న లకా నరేందర్‌ను అరెస్టు చేసి, అతడి వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, నిందితుడిపై సస్పెక్ట్‌ షీట్‌ ఓపెన్‌ చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

80 క్వింటాళ్ల పీడీఎస్‌ బియ్యం పట్టివేత

గూడూరు(మహబూబాబాద్‌): మండలంలోని బొద్దుగొండ శివారులో ఆదివారం రాత్రి డీసీఎం లారీలో అక్రమంగా తరలిస్తున్న 80 క్వింటాళ్ల పీడీఎస్‌ బియ్యాన్ని సోమవారం పట్టుకున్నారు. హెడ్‌ కానిస్టేబుల్‌ రమేష్‌ తెలిపిన వివరాల ప్రకా రం.. మండలంలోని మట్టెవాడకు చెందిన ఓ వ్యక్తితో పాటు, మరో ఇద్దరు కొంతకాలంగా రేషన్‌బియ్యాన్ని అక్రమంగా రవాణ చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తాము గస్తీ నిర్వహిస్తుండగా బొద్దుగొండ శివారుకు చేరుకోగానే, టీఎస్‌20, యుఏ1120 నంబర్‌ గల డీసీఎం వ్యాను రాగా తనిఖీ చేశామని, అందులో పీడీఎస్‌ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే ఆ విషయాన్ని సీఐకి సమాచారం అందించి, డీసీఎంను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ విషయమై విచారణ జరుపుతున్నామని హెడ్‌కానిస్టేబుల్‌ రమేష్‌ తెలిపారు.

13.5 క్వింటాళ్ల రేషన్‌బియ్యం..

నెక్కొండ(నర్సంపేట): నెక్కొండ రైల్వేస్టేషన్‌ నుంచి మహారాష్ట్రకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న 13.5 క్వింటాళ్ల రేషన్‌ బియ్యాన్ని సోమవారం ఉదయం పట్టుకున్నారు. నెక్కొండ ఎస్సై మిథున్‌ తెలిపిన వివరాల ప్రకారం.. చెన్నారావుపేట మండలంలోని అమీన్‌పేట శివారు రేసుల బోడు తండా, కందిగడ్డ, ఉప్పు తండాలకు చెందిన బానోత్‌ హంక్యా, భూక్య ఈర్య, బాదావత్‌ బాలు, వాంకుడోతు కాంతమ్మ, ధర్మ, రమేష్‌, ఈర్య, జల్లీ గ్రామానికి చెందిన భూక్య హర్యాలతో పాటు నెక్కొండలోని రాజీవ్‌నగర్‌ కాలనీకి చెందిన గుంటూరు విజయలు నెక్కొండ రైల్వేస్టేషన్‌ నుంచి పొరుగు రాష్ట్రాలకు సింగరేణి ప్యాసింజర్‌లో అక్రమంగా రేషన్‌బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడుల్లో నెక్కొండ ఏఎస్సై అన్నారావు, సిబ్బంది శ్రీనివాస్‌, మధుసూదన్‌, సుధీర్‌, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వృద్ధుడి ఆత్మహత్య

కురవి(డోర్నకల్‌): భార్య, బిడ్డ చేరదీయడం లేదని మనస్తాపానికి గురై ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన కురవి మండలంలోని నేరడ శివారులోని జంగిలిగొండ క్రాస్‌ రోడ్‌ వద్ద సోమవారం జరిగింది. కురవి ఎస్సై తీగల అశోక్‌ తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహులపేట మండలం జయపురానికి చెందిన చిందం వెంకటయ్య(70) గత కొన్ని సంవత్సరాలుగా సూరత్‌లో ఉంటున్నాడు. అతని చిన్న కుమార్తె కొండబత్తుల శ్రీలత నేరడలో ఉంటుంది. వెంకటయ్య చిన్నకుమార్తె వద్ద ఉంటున్నాడు. భార్య, బిడ్డ చేరదీయడం లేదని మనస్తాపానికి గురై జంగిలిగొండ క్రాస్‌రోడ్‌ వద్ద ఉన్న ఆలేటి ఎల్లయ్య ఇంటిలోని రేకుల షెడ్డుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం మానుకోట ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై అశోక్‌ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

2017-18 ADMISSIONS

■ 2017-18 Admissions available in D.Ed, B.Ed, TPT, HPT, ITI (గ్యారంటీ పాస్) Cont: 9533406650, 7416864330. [W-596569]

స్పెషల్ కంప్యూటర్ కోర్సులు

■ PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ మొ॥ 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt(R) సర్టిఫికెట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణాబజార్, చౌరస్తా, HNK. 9346465292. [W-596549]

ITI SEATS

■ Ekashila ITI, Jangaon. Established in 1981. ISO Certified Institutionలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, Diesel Mechanic మరియు Electronic Mechanic ట్రేడ్‌లలో సీట్లు కలవు. అడ్మిషన్లకు చివరి తేది: 28-8-17. అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర: 9848470667. [W-847396]

EDUCATION

■ డైరెక్ట్‌10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357, 9441579357, 9533332611. [G-597393]

■ Inter/Degree One Sitting Direct 10th B.A/B.Com/M.B.A/M.Com/B.Tech /M.Tech/M.A/M.C.A/B.Sc/M.Sc/B.B.A/ B.C.A/B.Ed/P.hd. Cont: 9966028640. [HA-529]

Services

యాత్రలు

■ కావేరి పుష్కరాల సందర్భంగా... శ్రీరంగం, రామేశ్వరం, కన్యాకుమారి, త్రివేంద్రం, శబరిమలై, తిరుపతి. బయల్దేరు తేది: 8th సెప్టెంబర్. 9 రోజులు భోజనంతో 8500/- 9949758499, 8522881919. [W-596610]

CITY@PEST CONTROL

■ చెదలు, బొద్దింకలు కొత్తగా కట్టబోయే బిల్డింగ్‌లకు ట్రీట్‌మెంట్ చేయబడును. Reg.No.1816, 15సం॥ గ్యారంటీ. సంప్ర: City@PestControl. Cell: 9246364485, 9542487565. [W-596602]

OLDAGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కి, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి మానసిక శారీరక వికలాంగులకు 24గం॥ వైద్యం. భోజనం, వసతి, అతి తక్కువ వ్యయంతో సేవలు. సంప్ర: 9346029991, 8520047454, 9391039990. [H-693438]

CIBIL SERVICES

■ CIBILకి సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించబడును మరియు ITR ఫైల్ చేయబడును. ఏకశిల పార్క్ ఎదురుగా, HNK. Cell: 8790207439, 9700914396. [W-596611]

వాస్తు యోగి

■ వాస్తు జగతంలో అద్భుతాలను సృష్టించిన వాస్తు ఎనర్జీ స్కానర్ మరియు లేఖర్ యాంటినా ద్వారా వైజ్ఞానికంగా సరళ వాస్తు సలహాలను ఉచితంగా చెప్పబడును. V.B గణేష్ స్వామి, 8500967548, [W-618496]

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8490]

HEALTH CARE



శ్రీలక్ష్మి ఆక్యుపంక్చర్ క్లినిక్

■ మోకాళ్ళ నొప్పులు, నడుం నొప్పులు, స్త్రీల ఆరోగ్య సమస్యలు, సయాటిక, షుగర్ వ్యాధులు నయం చేయబడును. మావద్ద ఆక్యుప్రెజర్ & మాగ్నెటిక్ థెరపి నేర్పించి సర్టిఫికేట్ ఇవ్వబడును. సంప్ర॥ సీనియర్ అక్యుపంక్చరిస్ట్, HR చిదిరం శ్రీనివాస్, హనుమాన్ గుడి దగ్గర, బస్టాండ్ రోడ్, HNK. 9959028820. [W-596613]

Wanted

■ Saptapadii Matrimony.com Wanted Service Managers for HNK Branch. Qly: DG/PG. Exp: above 3 years Any. Salary: 8500 పైన. Cont: 8367676156. [W-596618]

■ GNM నర్సులు మరియు ఆయాలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B. కాలేజి, ములుగు 'X' రోడ్, వరంగల్. [WA-232]

■ Associated with CDSL వరంగల్ జిల్లాలో GST Suvidha Centre కొరకు సంప్రదించగలరు. WGL: 9441237056, BHPL: 9908889240. [W-596608]

■ మా మైత్రి స్టోర్స్‌లో పని చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్టులు మరియు Team Developers కావలెను. జీతం: 6000- 8500/- Cont: 9100656568, 9491195618. [W-596619]

■ Ideaలో పని చేయుటకు Marketing Executives (M/F) కావలెను. అర్హత: 10th & above. Cont: Idea Store, Kishanpura, HNK. 9010354884. [W-596653]

■ CA Office at HNK Wanted Data Entry Operators (Ladies only) with Full knowledge of Typing and Computer Applications. Good Salary. Must Work 1 year. Cell: 9701084888. [WA-10979]

■ Ideaలో పని చేయుటకు డ్రైవర్ కావలెను. టైమింగ్స్: 6-30am-11am & 4pm -7pm. సాలరీ:6500/-. Idea Store, Kishanpura, HNK. Cell: 9640600601. [W-596652]

■ మా ఆఫీస్‌లో పని చేయుటకు M/F అభ్యర్థులు కావలెను. Q: 10th- డిగ్రీ. ఆకర్షణీయమైన సాలరీ ఇవ్వబడును. వివరాలకు వెంటనే సంప్రదించండి: సెల్: 8019280024. [W-596654]

■ WGL, HNKలలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 8గం॥డ్యూటీ: 7000/-, PF, ESI. అర్హత:10thపాస్. తెలంగాణ సెక్యూరిటీ సర్వీసెస్, WGL. 9100998007, 9959944182. [W-596651]

■ మిత్ర రెసిడెన్సీ(లాడ్జ్) లో పని చేయుటకు రూమ్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. రూం+ భోజనం & ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 0870-6450999, 9700094562. [W-618495]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు వరంగల్, హన్మకొండ, జనగాంలలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ. ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్. పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 8096185999, 8367556999. [B-594]

■ స్త్రీ/పు ఉద్యోగాలు. వరంగల్. C:9951944771 KZP 98481 31520. Q:10th to డిగ్రీ, ITI (P/F) సర్టిఫికేట్ జెరాక్స్‌తో సంప్రదించండి. Age: 26సం॥లోపు, ఫీజ్ లేదు. [S-608610]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మార్కెట్ దారికి మరమ్మతు చేపట్టాలి

- కార్మిక సంఘాల ఆందోళన



మార్కెట్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

వరంగల్ సిటీ: వరంగల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఎదుట సోమవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిచారు. మార్కెట్ రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఈ ఆందోళనతో మూడు గంటలపాటు మార్కెట్‌లో క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. రోడ్డు శిథిలావస్థకు చేరడంతో సరుకుల రవాణా, ఎగుమతి, దిగుమతుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా అధికారులు, పాలకవర్గానికి విన్నవించినా ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరో నెల రోజుల్లో సీజన్ ప్రారంభమవుతుందని మార్కెట్ రోడ్డు ఇలా ఉంటే ఇబ్బందులు పడాల్సివస్తుందని ఎడ్ల బండ్ల సంఘం, ట్రాన్స్‌ఫోర్ట్ సంఘం, హమాలీ కార్మిక సంఘం, గుమస్తాల సంఘం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల నాయకులతో చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడారు. పది రోజుల్లో సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. మంత్రి హరీష్‌రావుతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించడంతో కార్మికులు ఆందోళన విరమించారు. స్వామి, రాజు, మల్లేషం, రాజలింగం, రాజు, సాంబ య్య, నర్సయ్య, సీతయ్య, రాజేందర్, అయిలయ్య, ముత్తయ్య, రాజు, శివకుమార్, కలకొట్ల తరుణ్, చిన్న, సుధాకర్, జాన్సన్, ఏలాద్రి, బాబు, రాములు పాల్గొన్నారు.

కార్మికవర్గాల ఆందోళనతో నిలిచిన కాంటాలు



విక్రయాలు నిలిచిపోవడంతో నిరీక్షిస్తున్న రైతులు

- ఇబ్బంది పడ్డ రైతులు, మూడు గంటల ఆలస్యంగా క్రయవిక్రయాలు

వరంగల్ సిటీ: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్లో పనిచేసే అన్ని కార్మిక వర్గాలు మూకుమ్మడిగా మార్కెట్ పరిసర ప్రాంతంలోని ప్రధాన రోడ్లను మరమ్మతు చేయాలని నిర్వహించిన ఆందోళనతో మార్కెట్‌కు పంట సరుకులు తీసుకొచ్చిన రైతులు ఇబ్బందులు పడ్డారు. క్రయ విక్రయాలు ప్రారంభమయ్యే సమయానికి వర్షం రావడంతో పాటు ఇటు కార్మికులు కాంటాలు నిలిపివేసి, ఆందోళన బాట పట్టడంతో సోమవారం మార్కెట్లో కొనుగోళ్లు, అమ్మకాలు జరుగుతాయో లేదని రైతులు ఆందోళనకు గురయ్యారు. కాకపోతే సీజన్ కాకపోవడంతో అన్ని రకాల పంట సరుకులు మామూలుగానే అమ్మకానికి వచ్చాయి. ఒక పత్తి మాత్రం 7 వేల బస్తాలు రాగా, ఆందోళన ముగిసిన అనంతరం గరిష్టంగా ధర రూ.5125, మక్కలు 37 బస్తాలు రాగా రూ.1470, పల్లికాయ శూక రూ.4500, పచ్చిది రూ.2 వేలు, మిర్చి మొత్తం కలిపి 1800ల బస్తాలు అమ్మకానికి వచ్చాయి. కార్మికులు ఆందోళన నిర్వహిస్తున్నంత వరకు రైతులు తమ బస్తాల వద్ద నిరీక్షిస్తూ గడిపారు. అప్పటికే పంట సరుకులను కాంటాలను యార్డుల లోపలికి తరలించి, అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. 9 గంటలకు ప్రారంభం కావల్సిన కొనుగోళ్లు 12 గంటలకు మొదలై 2 గంటల వరకు కొనుగోళ్లు పూర్తయ్యాయి. ఇప్పటికైనా సీజన్ మొదలయ్యే లోపే పాలకవర్గం రోడ్ల మరమ్మతు గురించి సత్వర నిర్ణయం తీసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరారు.

ఉపాధ్యాయుడిపై దాడి

- తమ కూతురుతో అసభ్యకరంగా వ్యవహరించాడని తల్లిదండ్రుల ఆరోపణ
- ఖండించిన ఉపాధ్యాయుడు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరువర్గాలు
- కొనసాగుతున్న విచారణ



ఉపాధ్యాయుడిని పరామర్శిస్తున్న ఎంఈఓ సురేందర్

గణపురం(భూపాలపల్లి): గణపురం మండలకేంద్రం దళిత కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు పూజరి సుదయ్యపై అదే కాలనీకి చెందిన ఓ కుటుంబం సోమవారం దాడి చేశారు. పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న ఆలూరి మొగిళి మనవరాలు శనివారం పాఠశాలకు వెళ్లగా సుదయ్య తన పట్ల అసభ్యకరంగా వ్యవహరించాడని, ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం ఉదయం దీనిపై ఉపాధ్యాయుడిని ప్రశ్నించగా అతడు నిర్లక్ష్యంగా వ్యవహరించాడని మొగిలి, పాప తల్లిదండ్రులు ఆరోపించారు. బాలిక శనివారం ఉదయం పాఠశాలకు రాగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కానప్పటికీ తనను క్లాస్ రూమ్‌లో కూర్చోబెట్టామని బాలిక క్లాస్‌రూంలో అల్లరి చేస్తుండడంతో బయటకు పంపిచానని ఉపాధ్యాయుడు సుదయ్య తెలిపారు. చిన్నారిని భయటకు పంపించినందుకే తనపై దాడి చేశారని సుదయ్య వాపోయాడు. గతంలో మొగిలి కుమారుడు రాజు తనతో గొడవపడ్డాడని ఆ కోపంతోనే తనపై దాడి చేశారని ఆరోపించాడు. దీనిపై ఇరు వర్గాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయుడు సుదయ్య ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. ఆయనను ఎంఈఓ చిలువేరు సురేందర్ పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పోతర్ల సతీష్ దాడిని ఖండించారు.

టాటా ఏస్ వాహనం అదుపు తప్పి మహిళ మృతి

ఎదురుగా వస్తున్న వహానాన్ని తప్పించబోగా అదుపు తప్పి

ములుగు రూరల్: ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పిన టాట్‌ఎస్ వాహనం నుంచి పడిపోయిన ఓ మహిళ మృతి చెందింది. మంగపేట మండలం నిమ్మగూడెంకు చెందిన పుల్లమ్మ (55) నర్సంపేటకు టాటాఎస్ వాహనంలో వెళ్తున్న క్రమంలో జాకారం వద్ద పొలాల్లోకి దూసుకెళ్లింది. వాహనంలో డోర్ పక్కన కూర్చున్న పుల్లమ్మ(55) రోడ్డుపై జారీ పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.



కాలనీల్లో పందుల సంచారం



జనగామ: పట్టణంలో పందుల సంచారం రోజురోజుకు పెరిగిపోతుంది. పందులకు నిలయంగా జిల్లా కేంద్రం మారిపోతుంది. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346396

క్రీడల్లో రాణిస్తున్న ఆణిముత్యాలు

- ఇంటర్నేషనల్, నేషనల్ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ
- చదువులో మేటి.. ఆటల్లో పోటాపోటీ
- నేడు జాతీయ క్రీడాదినోత్సవం

జనగామ: జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు పేదింటి కుసుమాలు. చదువుతో పాటు క్రీడల్లో పోటాపోటీ ప్రతిభను కనబరుస్తూ భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకుంటున్నారు. సాంఘిక గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తూ కోచ్‌ల పర్యవేక్షణలో రాణిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి నిరుపేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక అకాడమీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఇంటర్నేషనల్ అండర్ -17 క్రికెట్‌లో సిల్వర్ మెడల్..



భూపాలపల్లి జిల్లా పరకాలకు చెందిన బొచ్చు కుమారస్వామి, సుమలత దంపతుల పెద్ద కుమారుడు పాల్సన్ ఇంటర్నేషనల్ అండర్ -17 క్రికెట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ప్రస్తుతం పదో తరగతి చదువుకుంటున్న పాల్సన్ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్నాడు. ఫిజికల్ డైరెక్టర్ రమేష్ పర్యవేక్షణలో క్రికెట్‌లో శిక్షణ పొందుతున్నాడు. గత ఏడాది డిసెంబర్‌లో నేపాల్ దేశం ఖాట్మండ్‌లో జరిగిన ప్రపంచ స్థాయి అండర్-17 పోటీల్లో భారత్ తరుపున ఆడాడు. కీపర్‌గా 23 వికెట్లు, బ్యాట్స్‌మెన్‌గా 63 పరుగులు సాధించి తనలోని సత్తాను చాటుకుని సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు.

ప్రోత్సాహం ఇవ్వాలి...

మాది వ్యవసాయ కుటుంబం. ఆర్థిక పరిస్థితులు అంతగా లేవు. అమ్మా, నాన్నలను బాగా చూసుకోవాలన్నదే నా కోరిక. కష్టపడి చదువుకుంటూ క్రికెట్‌లో రాణిస్తున్నా. ప్రభుత్వ ప్రోత్సాహం మరింత ఉంటే ఇండియా టీంలో ఒక్కడిగా ఉండాలని కోరుకుంటున్నా. – పాల్సన్, క్రికెట్ కీడ్రాకారుడు

బాల్ చేతిలోకి వచ్చిందంటే.. పాయింట్ రావాల్సిందే..



ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపుతిప్పే సత్తా.. జిల్లా.. రాష్ట్ర.. జాతీయ స్థాయిలో ఎన్నో విజయాలను సొంతం చేసుకున్నాడు జనగామ సాంఘిక గురుకుల పాఠశాల (విద్యార్థి) వి.శ్రావణ్‌కుమార్. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపెల్లికి చెందిన రేణుక, ఎల్లమ్మ పెద్ద కొడుకు శ్రావణ్‌కుమార్ ఇంటర్ ఫస్టియర్ చుదువుతున్నాడు. గత సంవత్సరం అక్టోబర్‌లో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం దుర్గి మండలంలో జరిగిన జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీల్లో తెలంగాణ తరుపున ఆడాడు. జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించి తనలోని క్రీడా నైపుణ్యాన్ని చాటాడు.

ఇండియా టీంకు ఆడాలన్నదే నా కోరిక...

ఇందులో సంపూర్ణంగా శిక్షణ పొందాలంటే చాలా ఖర్చుతో కూడుకున్నది. గురుకులంలో ఉన్నన్ని రోజులు ప్రభుత్వం చూసుకుంటుంది. ఇంటర్ పూర్తి చేసుకున్న తర్వాత కేవలం చదువు కోగలమే కానీ క్రీడల్లో శిక్షణ తీసుకోలేం. ప్రభుత్వం సహకారం అందిస్తే ఇండియా టీంకు ఆడాలన్నదే నా లక్ష్యం.

– వి.శ్రావణ్,నెట్‌బాల్ క్రీడాకారుడు

పంచ్..పంచ్‌కీ పాయింట్..



పిట్టకొంచెం.. కూత ఘనం.. అంటే ఈ పిల్లాడే కావచ్చు. జనగామ జిల్లా కేంద్రం సాంఘిక గురుకుల పాఠశాల విద్యార్థి బి.సిద్ధు. వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండలానికి చెందిన తల్లిదండ్రులు సుభాష్, నాగలక్ష్మిల పెద్ద కుమారుడు సిద్ధు గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుకుంటున్నాడు. గత ఏడాది హన్మకొండ జేఎన్ఎస్‌లో జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలు 35–40 కేజీల విభాగంలో పాల్గొన్నాడు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, హర్యానా క్రీడాకారులతో పోటీ పడ్డ సిద్ధు ఒక్క పాయింట్ తేడాతో మూడో ర్యాంకు సాధించాడు.

ప్రోత్సాహం అవసరం

గురుకులం చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన తర్వాత ప్రభుత్వ ప్రోత్సాహం కావాలి. ప్రస్తుతం తమ శిక్షణకు సర్కారు ఖర్చులు భరిస్తుంది. చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు ఆర్థిక పరిస్థితితులు అనుకూలించవు. – బి.సిద్ధు,బాక్సింగ్ క్రీడాకారుడు.

సౌకర్యాలు లేకున్నా...

ఖేల్



తరిగొప్పుల: సౌకర్యాలు లేకున్న రాష్ట్ర స్థాయి క్రీడలో రాణిస్తుంది జనగామ జిల్లా తరిగొప్పుల మండలం అక్కరాజుపల్లికి చెందిన జె. రమ్య. మండలంలోని ప్రభుత్వ బాలిక పాఠశాలలో పదో తరగతి చదువుతున్న రమ్య గత సంవత్సరం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన 'ఖేల్ ఇండియా ఖేల్' రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ప్రభుత్వం సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో అద్భుతంగా రాణిస్తానని అంటుంది.

– జె.రమ్య

న్యూస్ బాక్స్

గణేష్ మండపంలో డీసీపీ ప్రత్యేక పూజలు



కాలనీ వాసులతో డీసీపీ వెంకన్న

జనగామ: జిల్లా కేంద్రంలోని గుండ్ల గడ్డ గణేష్ మండపంలో డీసీపీ తేజావత్ వెంకన్న సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు యాదగిరి జగ్గారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాల వద్ద ఉత్సవ కమిటీ ప్రతినిధులు కాపలా ఉండాలన్నారు. శ్రీకాంత్, వాణి, రమణ, కిరణ్, అంజనేయులు, నీలవేణి, మాధవి, కరుణ, జాల రమేష్ ఉన్నారు.

భక్తుల సౌకర్యార్థం అతిథి గృహం

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూరులోని శ్రీ సిద్ధేశ్వర దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అతిథి గృహంను నిర్మిస్తున్నట్లు సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలోని గెస్ట్‌హౌస్‌ను నిర్మించనున్న భూమిని చదును చేసి ఆ మట్టి నమూనాలను సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాదాయ శాఖ వారు రూ. 50 లక్షలతో అతిథి గృహం, పిల్లల పార్కు, మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు చేశారన్నారు. భక్తుల పాలిట కొంగు బంగారమై నిలుస్తున్న సిద్ధన్న ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వంగపల్లి శేఖర్‌రెడ్డి, కరికె కరుణాకర్, యాదగిరి, మల్లయ్య, సిద్దులు, రాములు పాల్గొన్నారు.

మహిళలు స్వేచ్ఛగా జీవించాలి

బచ్చన్నపేట: ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు ఒకరిపై ఆధారపడకుండా స్వేచ్ఛగా జీవించాలని, అందుకోసం పొదుపును అలవరుచుకోవాలని తహసీల్దార్ విజయభాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో సోమవారం ఇందిరాక్రాంతి పథం 9వ వార్షికోత్సవ మహా సభలు జరిగాయి. ఎంఎస్ అధ్యక్షురాలు బావండ్లపెల్లి మంగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడారు. మహిళలు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని స్వయం ఉపాధిని పొందాలన్నారు. , జీవీబీ బ్యాంకు మేనేజర్ ఆశాలత, ఎంపీడీఓ పనస అనిత, ఏసీ ఆనంద్‌కుమార్, ఏపీఎం పిట్టల నరేందర్, ఎంఎస్ కార్యదర్శి బాలమణి, పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి



రాస్తారోకో చేస్తున్న టీజీడీఓ సభ్యులు, ప్రజలు

తరిగొప్పుల: మూడేళ్లు గడుస్తున్నా మండలంలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను పూర్తి చేయకపోవడం అధికారులు, ప్రజాప్రతినిధుల పనితీరుకు నిదర్శనమని తరిగొప్పుల అభివృద్ధి సొసైటీ కన్వీనర్ జంగ వీరయ్య అన్నారు. వెంటనే మరుగుదొడ్లను పూర్తిచేయాలని సోమవారం స్థానిక ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కనీసం ఆడవాళ్ల మానప్రాణాలు కాపాడే స్థితిలో మండలం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. మరుగుదొడ్లు లేక పోవడంతో మహిళ కండక్టర్లు, విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. మరుగుదొడ్లను పూర్తిచేయాలని లేని పక్షంలో చందాలు వసూలు చేసి నిర్మిస్తామని చెప్పారు. మణికంఠ, మేర్గ రాజు, సాదానందం, వెంకట స్వామి, మజుకర్, శ్రీను, పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

దేవాదుల నీటితో నింపొద్దు



జనగామ అర్బన్: బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వాపూర్ శివారు జయాల చెరువును దేవాదుల నీటితో నింపితే పంటలు మునిగిపోయే ప్రమాదం ఉంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారు.

– జంగిటి నాంపల్లి, పడమటి కేశ్వాపూర్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

మంగళవారం
ఆగస్టు । 29 । 2017
సాక్షి

తిరుమల సమాచారం



తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు– ఖాళీ లేవు
రూ.100 గదులు– ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం– ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారా'దన

వరంగల్ మార్కెట్ ధరలు

వస్తువులు (క్వింటాల్)	గరిష్టం (రూ.)	కనిష్టం (రూ)
వ్యాపారస్తులు	1411	1311
పల్లికాయ	4150	2000
విజయమసూరి(పాతవి)	2100	2100
ఆర్ఎన్ఆర్	2300	2300
ఎంటీయూ1010	1400	1300
మొక్కజొన్న		
వ్యాపారస్తులు	1470	1455
పల్లికాయ	4500	2000
జనుములు	2512	2512
కందులు కొత్తవి	4321	4050
పెసర్లు	4695	2559
ఆముదాలు	3525	3525
నువ్వులు(తెల్లవి)	6125	6015
పత్తి(క్వింటాల్)		
వ్యాపారస్తులు	5125	4800
పసుపు(క్వింటాల్)		
కాడి	7025	6025
గోల	6625	5625
మిర్చి(క్వింటాల్)		
తేజ	5000	2000
వండర్‌హాట్	2000	1100
తాలు	1000	500

పాడి-పంట



జిల్లా వ్యవసాయ శాఖాధికారి అనురాధ

పురుగుల మందు వాడకం

భూపాలపల్లి రూరల్: ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న ,వరి తదితర పంటల్లో పురుగుల ఉధృతి బాగా ఉంది. ఈ తరుణంలో రైతులు పురుగుల మందులు పిచికారీ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. లేదంటే విష ప్రభావానికి లోనయ్యే ప్రమాదముంటుంది. పురుగుల మందులు తయరయ్యే కర్మాగారాలు, నిల్వ ఉండే గిడ్డంగుల్లో పనిచేసే కార్మికులతో పోలిస్తే, పంట చేలకు పిచికారీ చేసే రైతులపైనే ప్రభావం ఎక్కువగా పడుతుంది. సరైన రక్షణ చర్యలు తీసుకోకపోతే తక్షణం దీర్ఘ కాలంలో ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. విష ప్రభావానికి లోనైన వ్యక్తికి అందించాల్సిన ప్రథమ చికిత్స, ముందు, జాగ్రత్తల గురించి జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ సూచనలు చేశారు.

- మందు డబ్బాలపై ఉన్న లేబుళ్లను చదవాలి, దాని ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలి. డబ్బాల మూతలు నెమ్మదిగా తెరవాలి. నాణ్యమైన చిల్లులు లేని పిచికారీ పరికరాలను ఉపయోగించాలి. పిచికారీ సమయంలో శరీర సంరక్షణ చర్యలు తీసుకోవాలి. ఎదురు గాలికి పిచికారీ చేయరాదు. నీళ్లు, సబ్బు, రుమాలు, నోటిగుడ్డ, చేతి గ్లౌజ్‌లు వంటివి అందుబాటులో ఉంచుకోవాలి.

చర్మం ద్వారా ..

పంట చేలపై మందులు పిచికారీ చేసేటప్పుడు శరీరంపై పడితే చర్మం ద్వారా విషపదార్థం లోపలికి చొచ్చుకొని పోతుంది. పుండ్లు, గాయాలు ఉంటే మరింత సులభంగా ప్రవేశిస్తుంది. పురుగుల మందులు పిచికారీ సమయంలో వెలువడే రసాయనాలు గాలిలో కలుస్తాయి. ఇవి ముక్కు ద్వారా నేరుగా శరీరంలోకి వెళ్లి హాని కలిగించే అవకాశాలున్నాయి. పురుగుల మందులు ముట్టుకున్నప్పుడుగానీ, వాడిన తర్వాత గాని చేతులు శుభ్రం చేసుకోవాలి. సబ్బుతో బాగా కడిగిన తర్వాతే ఆహార పానీయాలు తీసుకోవాలి.

జాగ్రత్తలు..

పురుగుల మందు చర్మం మీద పడినప్పుడు వెంటనే శుభ్రమైన నీరు, సబ్బుతో పలుమార్లు కడుగాలి. కంటిలో పడినప్పుడు కూడ జాగ్రత్తగా నీటితో శుభ్రం చేసుకోవాలి. చికిత్స కోసం వెంటనే వైద్యున్ని సంప్రదించాలి. పురుగుల మందులు ముక్కు ద్వారా లోనికి వెళ్లినప్పుడు గాలి దారళంగా వచ్చే ప్రదేశంలో ఉంచాలి. శ్వాస తీసుకోవడంలో కష్టమైన, పూర్తిగా ఆగిపోయిన వెంటనే కృత్రిమ శ్వాస ఇవ్వాలి. వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించాలి. నోటి ద్వారా విషం ప్రవేశించినప్పుడు లక్షణాలను బట్టి వెంటనే వాంతి చేయించాలి, గ్లాసు వేడి నీళ్లలో ఒక స్పూను ఉప్పు లేక ఆవాల పొడి కలిపి తాగించాలి. గొంతులో చేతివేళ్లు పెట్టి కక్కించాలి. కడుపులో పదార్థం ఖాళీ అయ్యే వరకు ఇలా చేస్తూనే ఉండాలి. సాధ్యమైనంత తొందరలోనే వైద్యుడిని సంప్రదించి వైద్యం తీసుకోవాలి. పిచికారీలో వాడిన మందు డబ్బాల వివరాలను వైద్యులకు అందించాలి. దీంతో వైద్యులకు అవగహన ఏర్పడి వైద్యం అందించడం సులువుగా ఉంటుంది.

భవిష్యం



మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

గుంటూరు వరంగల్ వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
32.8°/24.8°
30.3/24.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

కార్మికుల సంక్షేమమే లక్ష్యం

ఐఎన్‌టీయూసీ-327
రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీధర్

జనగామ: తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం (ఐఎన్‌టీయూసీ-327) పాటు పడుతుందని సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇ. శ్రీధర్ అన్నారు. రాష్ట్రంలో వచ్చేనెల 8న నిర్వహించనున్న వన్ ఇండ్రస్టీ వన్ యూనియన్‌కు జరుగుతున్న ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం మోటారు బైక్ ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు మాస్టర్‌స్కేల్ అమలు, అన్‌మ్యాన్ డిస్ట్రిబ్యూషన్ కార్మికుల క్రమబద్ధీకరణపై పోరాటం చేస్తామని, ఇందుకోసం ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.


మాట్లాడుతున్న శ్రీధర్

రిటైర్మెంట్ వయస్సును 60 సంవత్సరాలకు పెంచేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, ఉద్యోగులకు పరిమితి లేని వైద్య సేవలు అందించేలా చూస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నీలం ఐలేష్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి సీహెచ్.నరేందర్‌రెడ్డి, అడిషనల్ కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కంపెనీ కార్యదర్శి సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంబాబు, అధ్యక్ష, కార్యదర్శులు బాలు, వీరాంజనేయులు, కోశాధికారి నరోత్తం రెడ్డి, భువనగిరి జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు, నాయకులు వేణు, వెంకటేశ్వర్లు, రాజేందర్, విజయ్‌కుమార్, వెంకటయ్య, రమేష్, మల్లేష్, యశోద, మమత, శరణ్య, కుమారి, సురేష్ పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: రాజకీయాలకతీతంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు, కార్మికుల హక్కుల సాధన కోసం సమరశీల పోరాటం చేపడుతామని ఐఎన్‌టీయూసీ(327) యూనియన్ స్టేట్ జనరల్ సెక్రటరీ ఇ.శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయం నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకూ మోటారు సైకిళ్ల ర్యాలీలో పాల్గొన్న ఆయన యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమాల గడ్డగా పేరొందిన దేవరుప్పుల నుంచి ఆగస్టు 8న జరిగే విద్యుత్ శాఖ కార్మిక సంఘాల ఎన్నికల ప్రచారానికి ఇక్కడి నుంచే శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు. గడిచిన చరిత్ర చూస్తే విద్యుత్ శాఖలో నెలకొన్న ఉద్యోగుల అపరిష్కృత సమస్యల సాధన కోసం 327 నిరంతర కార్యాచరణ ఉద్యమాలు చేపట్టిందన్నారు. ఏళ్లతర బడి చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజేషన్ చేస్తూ ఓ వైపు ప్రకటించిన ప్రభుత్వం మరోవైపు కోర్టుకు తీసుకెళ్లిన దుర్ఘటనను గమనించాలన్నారు. ఐఎన్‌టీయూసీ-327 జనగామ జిల్లా అధ్యక్షుడు నీలం ఐలేష్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, డివిజన్‌అధ్యక్ష,కార్యదర్శులు బాలు, వీరాంజనేయులు, మండల నాయకులు ఎస్ఎల్ఐ యాదగిరి, ఎం మహేందర్, లక్ష్మయ్య, వై.శ్రీనివాస్, మధు, ప్రభాకర్, మధు, భాస్కర్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

'డబుల్ బెడ్‌రూమ్'లో అవకాశం కల్పించాలి


మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీ దేవసేన

జనగామ: ఇందిరమ్మ పథకంలో పట్టాలు ఉన్న లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూంలో అవకాశం కల్పించాలని కోరుతూ పట్టణంలోని 9వ వార్డుకు చెందిన మహిళలు కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. మునిసిపల్ వైస్ చైర్మన్ నాగారపు వెంకట్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇళ్ల పట్టాలు అందించి ఏళ్లు గడిచిపోతున్నా స్థలాలు కూడా చూపించ లేని స్థితిలో అధికారులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ సముదాయం ఎదురుగా మహిళలు బైఠాయించారు. కలెక్టర్ శ్రీదేవసేన రాగానే ఆమెతో మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి


జెండా ఆవిష్కరిస్తున్న వీహెచ్‌పీఎస్ నాయకులు

జనగామ అర్బన్: వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పిం చాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్ అన్నారు. జిల్లా డివిజన్ అధ్యక్షుడు బిర్రు నగేష్ అధ్యక్షతన సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన స మావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికలాంగులకు డబుల్‌బెడ్ రూం ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్సిడీ రుణాలు తమకు సైతం ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశా రు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా మహిళా వీహెచ్‌పీఎస్ అధ్యక్షురాలు సింగిరెడ్డి స్వరూపరెడ్డి, ఉపాధ్యక్షురాలు జంగిటి మమత, బీసీ మహిళ నాయకురాలు మడికం టి రేణుక, మండలాల అధ్యక్షులు గజ్జి శంకర్, కళ్యాణం రాజు, సందీప్, సుధాకర్, రమేష్, రాజు, భిక్షపతి పాల్గొన్నారు.

రెండు గ్రామాలకు ఒక నర్సరీ

- వచ్చే ఏడాది హరితహారం కోసం కోటి మొక్కల పెంపకం
- జిల్లా కో ఆర్డినేషన్ సమావేశంలో కలెక్టర్ శ్రీదేవసేన


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జనగామ: జనగామ జిల్లాలో వచ్చే ఏడాది నాలుగో విడత హరితహారం కోసం రెండు గ్రామాల్లో ఒక నర్సరీని ఏర్పాటు చేసుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని కలెక్టర్ శ్రీ దేవసేన అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో సోమవారం రాత్రి జరిగిన జిల్లా కోఆర్డినేషన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో వంద నర్సరీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో నర్సరీలో 50వేల చొప్పున కోటి మొక్కలు పెంచనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు కావాల్సిన మొక్కలను పెంచే బాధ్యతను సర్పంచ్‌లకు అప్పగిస్తున్నట్లు పేర్కొన్నారు. డీఆర్డీఏ శాఖ 50, అటవీశాఖ 50 నర్సరీలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

18, 19 తేదీల్లో బతుకమ్మ చీరల పంపిణీ

జిల్లాలో వచ్చే నెల18, 19వ తేదీల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాకు 2.05 లక్షల చీరలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రేషన్‌కార్డులో పేరు ఉండి.. 2015 ఆగస్టు1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరలు అందించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. చీరల పంపిణీ కోసం నాలుగు గ్రామాలకు ఒక ప్రత్యేక అధికారి, గ్రామానికి ఒక కింది స్థాయి సిబ్బంది(అధికారి)ని నియమిస్తామని తెలిపారు. సెప్టెంబర్ రెండో వారంలో జిల్లాకు చీరలు చేరుకుం టాయని, జనగామలో కలెక్టర్ కార్యాలయం, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలకు చెందిన వాటిని వ్యవసాయ మార్కెట్‌గోదాంలో భద్రపరుస్తామన్నారు. డీఆర్డీ ఓ జయచంద్రారెడ్డి, అటవీశాఖ డీఎస్ఓ

కేజీబీవీ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి
- కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న నర్సిరెడ్డి

జనగామ: కేజీబీవీల్లో విధులు నిర్వర్తిస్తున్న స్పెషల్ ఆఫీసర్స్, కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్స్ (సీఆర్‌టీ) ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కేజీబీవీ ఉద్యోగులతో వెట్టి చాకిరీ చేయిస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని ఆరోపించారు. మహిళా ఉద్యోగులకు కనీస సెలవులు లేకపోవడం శోచనీయమన్నారు. సిబ్బంది కొరతతో పని ఒత్తిడి అధికంగా పడుతుందని, ఇది బోధనపై ప్రభావాన్ని చూపిస్తోందని అన్నారు. సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పి.చంద్రశేఖర్‌రావు, జి. శ్రీనివాస్, అశోక్, సుధీర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, మడూరి వెంకటేశ్, మాడిశెట్టి క్రిష్ణమూర్తి, గొట్టె కనయ్య, బేతి శ్రీధర్, టి. శ్రీనివాస్, జంపయ్య, కేజీబీవీ సిబ్బంది కృష్ణవేణి, స్వప్న, జీవన ప్రియ, నవీన, రేణుక, కల్పన, మంజుల, జ్యోతి, శైలజ, చైతన్య, కౌసల్య, సీఆర్‌టీలు, పీఈటీలు, ఏఎన్ఎంలు, ఒకేషనల్ టీచర్స్, నైట్ వాచ్‌మెన్స్, అకౌంటెంట్లు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

జనగామ అర్బన్: గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ, ఉద్యోగాలు కల్పించబడునని డీఆర్‌డీఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ నీరజ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్, భోజన వసతి కల్పించడంతో పాటు యూనిఫాం, రవాణా చార్జీలు, సెల్‌ట్యాబ్ ఇవ్వబడునని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30 లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8142554665 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వాన్ని మోసగించిన ఇద్దరి అరెస్ట్

కొడకండ్ల: స్వయం ఉపాధి కోసం అందించిన రుణం డబ్బులను సొంత అవసరాలకు వాడుకొని ప్రభుత్వాన్ని మోసంచేసిన కేసులో ఇద్దరిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై ఎంబాడి సత్యనారాయణ తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ మండలంలోని మొండ్రాయి శివారులోని గిర్నితండాకు చెందిన ధరావత్ వెంకట్రాంనాయక్, భూక్య సుందర్‌లు స్వయం ఉపాధి కోసం ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గేదెల కొనుగోలు కోసం రుణం తీసుకొన్నారు. వచ్చిన డబ్బులను వారు గేదెలను కొనుగోలు చేయకుండా సొంత అవసరాలకు వాడుకొని ప్రభుత్వాన్ని మోసం చేశారు. జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి చందన నివేదిక మేరకు వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చంద్రబాబుకు పట్టిన గతే కేసీఆర్‌కూ పడుతుంది

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బర్ల శ్రీరాములు

జనగామ అర్బన్: పాలనలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చంద్రబాబుకు పట్టిన గతే తెలంగాణ సీఎం కేసీఆర్‌కు రాబోయే రోజుల్లో పడుతుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బర్ల శ్రీరాములు అన్నారు. స్థానిక గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో సోమవారం బషీర్‌బాగ్ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించి నివాళులర్పించారు. కేమిడి మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శ్రీరాములు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల ఉద్యమం, ప్రజాపోరాటాల ముందు పాలకులు తలవంచక తప్పదనడానికి బషీర్‌బాగ్ సంఘటనే సాక్షంగా నిలుస్తుందన్నారు. బషీర్‌బాగ్ కాల్పుల్లో మృతి చెందిన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలకు సమావేశంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో గీత సంఘం నాయకులు పెద్ది యాదగిరి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి యెండ్రు వైకుంఠం, ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమనాథ్, యాదగిరి, లక్ష్మీనారాయణ, నీల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు కల్పించాలి..



క్రీడాకారులకు రిజర్వేషన్లు కల్పించాలి. అన్నిరంగాల్లో ప్రాధాన్యతనివ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలి. ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలి. ప్రొ.కబడ్డీలో గ్రామీణ క్రీడాకారులను ఎంపిక చేయాలి. పేద క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు తీసుక వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంది.

– ఎండీ రబ్బానీ, కబడ్డీ కోచ్, చల్లగరిగె

జాతీయ స్థాయిలో ఆడాను..



సీనియర్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని రబ్బానీ ప్రోత్సాహంతో ఐదు సార్లు జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లా తరుపున ఆడాను. ఎన్నో పతకాలు సాధించాం. ఇప్పటికీ జూనియర్, సబ్ జూనియర్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వం స్పందించి గ్రామీణ క్రీడాకారులను ఆదుకోవాలి.

– చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ క్రీడాకారుడు

పీఈటీ కోర్సు పూర్తి చేశా..



కబడ్డీ ఆటంటే ప్రాణం. ఐదో తరగతి నుంచే ప్రాక్టిస్ చేశాను. సీనియర్ క్రీడాకారుల ప్రోత్సాహంతో ఎనిమిది సార్లు రాష్ట్ర స్థాయిలో, నాలుగు సార్లు జాతీయ స్థాయిలో ఆడాను. జిల్లా పేరు నలు దిశలు చాటాం. రబ్బానీ ప్రోత్సహం మరువలేనిది. ప్రస్తుతం పీఈటీ కోర్సు పూర్తి చేశాను. డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నా.

– నేరెళ్ల అరుణ్‌కుమార్, జాతీయ క్రీడాకారుడు

రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారుల

- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గు...
- ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

ఆటల

పల్లెల్లో క్రీడాకారులకు కొదవ లేదు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉన్నారు. అలాంటి పల్లె క్రీడాకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వారికి తగిన శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటే రాష్ట్రానికి, దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తెస్తామంటున్నారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..

చివరికి కుల వృత్తే ఆధారం..



బాల్నె శ్రీనివాస్

హసన్‌పర్తి: ఈయన పేరు బాల్నె శ్రీనివాస్. అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామం. ఇంటర్ వరకు చదువుకున్న ఈయన కబడ్డీ క్రీడాకారుడు. 1992లో హర్యానాలో జరిగిన జాతీయస్థాయి జూనియర్ రూరల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కెప్టెన్‌గా వ్యవహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు, సిర్పూర్ కాగజ్ నగర్, వరంగల్, ఐలాపూర్, గోదావరిఖనిలో జరిగిన సబ్ జూనియర్ జిల్లాస్థాయి, అంతర్‌రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన ప్రదర్శించాడు. జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు కెప్టెన్‌గా వ్యవహరించిన శ్రీనివాస్ చివరికి కుల వృత్తి దిక్కైంది. ప్రభుత్వ, ప్రైవేట్ కంపనీల్లో ఉద్యోగం లభించకపోవడంతో తాటి చెట్లు ఎక్కుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

అప్పుడు చప్పట్లు కొట్టారు.. ఇప్పుడు చూసే వారేలేరు...



జూలూరి రవీందర్

ఈయన పేరు జూనూరి రవీందర్. అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామం. జాతీయ స్థాయిలో మంచి ప్రదర్శన కనబర్చాడు. ప్రస్తుతం కిరాణం షాపు నిర్వహిస్తు జీవనం గడుపుతున్నాడు. 1989లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన సబ్ జూనియర్ పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. విజయవాడ, ముంబాయి, కలకత్తా, వరంగల్‌లో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనప్పటికీ ఉద్యోగం కోసం ప్రయత్నించిన దొరకపోవడంతో ఆటో డ్రైవర్‌గా పనిచేశాడు. 2004లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రవీందర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో రవీందర్ కాలు తొలగించారు. ప్రస్తుతం చిన్న కిరాణం షాపు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం షాపు కూడా సక్రమంగా నడవకపోవడం వల్ల కుటుంబ సభ్యులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.

వరంగల్ స్పోర్ట్స్ : స్వాతంత్ర్యం అనంతరం 41 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా 1988లో క్రీడలను గుర్తిస్తూ మన రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. తద్వారా క్రీడలకు ఉద్యోగ నియామకాలు.. ప్రతిభ గల క్రీడాకారులకు ప్రోత్సహకాల అందజేత ఈ చట్ట రూపంలోకి వస్తాయి. అంతకుముందే క్రీడాకోటాలో ఉద్యోగ రిజర్వేషన్ల కోసం 1977లో ఈ చట్టం కోసం ఉద్యమాలు జరిగాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో క్రీడాకోటా కోసం జీఓ నంబర్ 115 తీసుకొచ్చి అక్రమమార్గంలో గ్రూప్4 నియామకాలు జరిగాయి. ఈ నియామకాల్లో సీమాంధ్రకు చెందిన కొందరు అక్రమంగా లబ్ధిపొందారని ఛాలెంజ్ చేయడంతో 1988లో చట్టం వచ్చింది. అనేక సంవత్సరాల తర్వాత మే4, 2000 సంవత్సరంలో అప్పటి సీఎం చంద్రబాబు క్రీడాపాలసీకి జీఓ నంబర్ 84 తొలిసారిగా క్రీడాకారుల సంక్షేమార్థం క్రీడాపాలసీని తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ జీఓ ఆధారంగానే క్రీడాపాలసీ కొనసాగుతుంది. 2012లో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, 2016లో తెలంగాణ ప్రభుత్వం సైతం క్రీడాపాలసీ జీఓకు మెరుగులు దిద్దుతూ కొత్తపాలసీగా నామకరణం చేసింది. జీఓ నంబర్లు మారిన పాలసీ అమలులో మార్పు మాత్రం రావడం లేదు. క్రీడాపాలసీ జీఓ ఆధారంగా క్రీడాకారులకు నగదుతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తుంది. ఇవి కూడా ఎక్సైజ్ సుంకం నుంచి 5 శాతం, కార్పొరేషన్, గ్రామపంచాయతీ, మున్సిపాలటీల సెస్ నుంచి 3శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 0.5శాతం నిధులను కేటాయించాలని పాలసీ చెబుతుంది. అయితే క్రీడాపాలసీ ప్రకారం క్రీడాకారుల సంక్షేమం, ఉపాధి అంశమైన రిజర్వేషన్ల కల్పనలో ఈ జీఓల ఆధారంగా క్రీడాకారులకు లబ్ధిచేకూర్చడం ఆచరణ సాధ్యం కాదు. జనరల్ విభాగంలోని అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని అమలుకు నోచుకోవడం లేదు.

అమలుకు నోచుకోని క్రీడాపాలసీ

చిట్యాల(భూపాలపల్లి) : మండలంలోని చల్లగరిగె గ్రామం ఆటలకు అడ్డాగా మారింది. కబడ్డీకి ఆ పల్లె పుట్టినిల్లుగా పేరు గడిచింది. గత 40 ఏళ్ల నుంచి కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. చల్లగరిగె క్రీడాకీర్తిని నలుదిశలు చాటుతున్నారు. గ్రామంలో 5 వేలకు పైగా జనాభా ఉంది. 500లకు పైగా క్రీడాకారులు ఉన్నారు.

ఆటలకు ఆదిగురువులు

చల్లగరిగె గ్రామంలో గ... ఏళ్ల క్రితం నుంచి కబడ్డీ, బ్యా... క్రీడలకు అనేక మంది ఆదిగు... ఆగయ్య, కర్రె నర్సింహారెడ్డి, ... కర్ణాకంటి దేవేందర్‌రెడ్డి, కర్రె... రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, రబ్బా... ఆటకు బీజం వేశారు. వారి ... ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, ... కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉ... ఖాన్‌ను తమకు దేవుడని కొ...

కబడ్డీ అంటే రబ్బానీ..

మండలంలో కబడ్డీ అం...



చిట్యాల... ప్రాక్టిస్ చేస... క్రీడాకారులు

పరుగుల రాణి.. శిరీష



మంత్రి ఈటల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న శిరీష(ఫైల్)

కమలాపూర్ (హుజూరాబాద్): చిన్నతనం నుంచి ఆ అమ్మాయికి క్రీడలంటే అమితాసక్తి. 2010లో ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచే పరుగుల పోటీల్లో రాణిస్తోంది. ఆమె ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు సైతం ఆమెను ప్రోత్సహించారు.దీంతో పాఠశాల స్థాయి నుంచే పరుగుల పోటీల్లో పాల్గొంటూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి పలు పతకాలు, పలువురి ప్రశంసలు అందుకోవడమే కాకుండా రెండు సార్లు జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొంది. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లికి చెందిన వ్యవసాయ కుటుంబీకులైన అన్నారపు సాయిలు, శోభారాణి దంపతుల చిన్నకూతురు శిరీష. ఐదో తరగతి నుంచి కరీంనగర్ ఎల్ఎండీ కాలనీలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో చదివిన శిరీష ప్రస్తుతం వరంగల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొ మా ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పాఠశాల స్థాయిలో కోచ్‌లు లాజరస్, ఎంజేపీ ప్రిన్సిపాల్ పత్యం శ్రీనివాస్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను పరుగు పోటీల్లో రాణించానని, ఒలింపిక్స్‌లో పాల్గొనాలనేది జీవిత లక్ష్యమని, ప్రభుత్వం తనను ప్రోత్సాహిస్తే మరింతగా రాణిస్తానంటోంది శిరీష.

వాలీబాల్‌లో ఉన్నత శిఖరాలకు ఎదిగిన వెంకటనారాయణ



మెడల్స్‌తో కన్నా వెంకటనారాయణ

కేసముద్రం(మహబూబాబాద్): గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ఓ సామాన్యుడు చిన్నతనం నుంచి వాలీబాల్‌పై ఉన్న ఆసక్తి ఇంతింతై వటుడింతై అన్నమాదిరిగా ఏకంగా వాలీబాల్ క్రీడల్లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి అందరికి ఆదర్శంగా నిలిచాడు కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామానికి చెందిన కన్నా వెంకటనారాయణ. గ్రామానికి చెందిన కన్నా లక్ష్మీ, మార్కయ్య దంపతుల రెండో కుమారుడైన కన్నా వెంకటనారాయణ చదువుకునే రోజుల్లో పాఠశాల మైదానంలో ఆడుతున్న వాలీబాల్ క్రీడను ఆసక్తిగా చూస్తుండేవాడు. క్రమేపి ఆటపై ఉత్సాహాన్ని కనబరచి కొమురయ్య సార్ పోత్సాహంతో మిని నేషనల్‌లో ఆడి ప్రతిభ కనబర్చాడు. అక్కడి నుంచి సీనియర్ నేషనల్, ఫెడరేషన్ టోర్నమెంట్, డిపార్ట్‌మెంట్ టోర్నమెంట్, జూనియర్ ఇండియా, సీనియర్ నేషనల్, సీనియర్ ఇండియాస్థాయిలో ఆడి ప్రతిభను కనబరుస్తూ వచ్చాడు. 22 సంవత్సరాల క్రీడాప్రస్థానంలో వివిధ రకాల మెడల్స్ సాధించి ఇనుగుర్తి గ్రామానికి పేరుప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పోర్ట్స్ కోటా కింద మొదట సెంట్రల్ ఎక్సైజ్‌లో ఉద్యోగం, తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియాలో, రైల్వేలో ఉద్యోగం చేసిన వెంకటనారాయణ, ప్రస్తుతం ఆర్టీసీలో స్పోర్ట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తూ, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా, సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

జూడో క్రీడకు ప్రసిద్ధి 'ధర్మారం'

గీసుకొండ(వరంగల్ రూరల్): నగరంలోని ధర్మారం జూడో క్రీడకు ప్రసిద్ధి. ఇక్కడ శిక్షణ పొందిన వారు చాలా మంది రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడమే కాకుండా అనేక పతకాలను సాధించారు. 1993 నుంచి గ్రామంలో జూడో పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం జూడో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న కైలాశ్‌యాదవ్ గ్రామంలో జూడో అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ప్రత్యేకంగా శేగిరి, పొడాల రామయ్య అనే వారిని కోచ్‌లుగా నియమించి విద్యార్థుల్లో జూడో పట్ల ఆసక్తిని పెంచారు. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో పాల్గొని పతకాలను సాధించారు.



12 సార్లు జాతీయ... జూడో పోటీల్లో పా...

జరిగిన... నుం...

కష్టపడి కానిస్టేబుల్ అయ్యాను..



కబడ్డీ ఆట కోసం రోజు రన్నింగ్ చేయడం వలన కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాను. ఐదు సార్లు రాష్ట్ర స్థాయి, రెండు సార్లు జాతీయ స్థాయిలో ఆడడం జరిగింది. కష్టపడి ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాను. ప్రస్తుతం హైదరాబాద్‌లో పోలీసు శిక్షణ పొందుతున్నాను.

– పాలకుర్తి నవీన్, జాతీయ క్రీడాకారుడు

ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి..



గ్రామంలోని పీఈటీలు, సీనియర్ల సహకారం, ప్రోత్సాహంతో కబడ్డీ క్రీడలో రాణించాను. 2011లో హైదరాబాద్‌లో, 2012లో చెన్నైలో జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాను. క్రీడాకారులను గుర్తించి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటే ప్రోత్సాహంగా ఉంటుంది.

– వేళ్ల శ్రీకాంత్, కబడ్డీ క్రీడాకారుడు

కబడ్డీకి కేరాఫ్‌గా ఛాగల్లు..



ఛాగల్లు గ్రామం ప్రస్తుతం కబడ్డీ క్రీడకు పెట్టింది పేరుగా మారింది. 1983లో కబడ్డీ క్రీడను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 'సమత క్రీడా మండలి' స్థాపించాం. మండలి అధ్యక్షుడు, సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో యువతకు కబడ్డీలో శిక్షణ ఇచ్చేవాళ్లం. రోజురోజుకు కబడ్డీ ఆదరణకు పెరగడంతో పాటు ఇక్కడి నుంచి ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లడం సతోషంగా ఉంది.

– గాండ్ల మల్లిఖార్జున్, పీఈటీ

పల్లెలు



చిట్యాల: కబడ్డీ ఆడుతున్న కోచ్ రబ్బానీ

...ు

...్తింపు

...త 40

...్యాడ్మింటన్

...రువులుగా మారారు. బండి

బండి నగేష్, కర్రె పురేందర్‌రెడ్డి,

సనోత్తంరెడ్డి, కర్రె సాంబశివరెడ్డి,

...్బనీ, రాజిరెడ్డి, చంద్రమౌళిలు

క్రీడాస్ఫూర్తిని పుణికిపుచ్చుకొని

జాతీయ స్థాయికి ఎదిగారు.

...పాధ్యక్షుడు మహ్మద్ అజీజ్

...నియాడుతున్నారు.

...టే రబ్బానీ అంటారు. గత

ఇరువై ఏళ్ల నుంచి రబ్బానీ ఎందరో విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. జోన్, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించారు. ప్రతి యేటా మూడు సార్లు జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరాలు చల్లగరిగెలోనే నిర్వహించి ఐదు జిల్లాల స్థాయి ఆహ్వానిత జట్లకు పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్నారు.



...ల: ...స్తున్న ... (ఫైల్)

కనీసం మ్యాట్లు, ఇతర క్రీడా సామగ్రి లేకుండానే శిక్షణ పొందు తూ విద్యార్థులు రాటుదేలు తున్నారు. గ్రామానికి చెందిన దార్న కన్నయ్య 1994లో జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొన్నారు. దు పాకి సంతోష్‌కుమార్ గతంలో పాఠశాల స్థా యి ...చే జాతీయ, యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర జూడో అసోసియేషన్ ద్వారా రాష్ట్రస్థాయి టీంలకు మేనేజర్‌గా వ్యవహించారు. అలాగే ధర్మారంకు చెందిన గాదె విష్ణు ఇప్పటి వరకు 12 జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు. గోదాసి వెన్నెల అనే విద్యార్థిని 2017 లో ఆగ్రాలో ...వ జా తీయ జూడో పోటీల్లో పాల్గొంది.



...ు స్థాయి ...ాల్గొన్న విష్ణు

కబడ్డీలో కెవ్వుకేక ఛాగల్లు..

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంలోని ఛాగల్లు గ్రామం కబడ్డీ క్రీడకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంది. గ్రామంలో కబడ్డీ క్రేజ్ విపరీతంగా ఉండగా గ్రామం నుంచి పలువురు యువకులు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడి గుర్తింపు పొందారు. గ్రామానికి చెందిన పొన్న చేరాలు, గాండ్ల మల్లిఖార్జున్, పట్టాభి రామారావు, గాండ్ల కొమురయ్య, చిత్తరంజన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, అమీర్‌పాషా, దయ్యాల కుమార్ తదితరులు గ్రామంలో కబడ్డీ అభివృద్ధికి కృషి చేశారు. రోజూవారి పనులు చేసుకుంటూనే ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా కబడ్డీ ఆడేవారు. 1983లో 'సమత క్రీడా మండలి'ని స్థాపించి దాని ఆధ్వర్యంలో 1984 నుంచి ప్రతీ ఏటా సంక్రాంతి పండుగకు ముందు కబడ్డీ క్రీడలు నిర్వహించేవారు. ఏ పోటీలకు వెళ్లినా ప్రథమస్థానంలో నిలువడంతో గ్రామం కబడ్డీలో కెవ్వుకేకగా పేరు తెచ్చుకుంది. దీంతో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు జాతీయ స్థాయిలో రాణించారు. గ్రామస్తుడు, కబడ్డీ క్రీడాకారుడు, జనగామ జోన్ అధ్యక్షుడు గాండ్ల మల్లిఖార్జున్ శిక్షణలో పలువురు కబడ్డీ క్రీడాకారులు తయారయ్యారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తలపడుతున్న ఛాగల్లు క్రీడాకారులు(ఫైల్)

గ్రామస్థాయి నుంచి తెలంగాణ కోచ్‌గా..

గోవిందరావుపేట: మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి తన గ్రామంలో ఆడుకుంటున్న వాలీబాల్‌పై మక్కువతో నేర్చుకుని అంచెలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కోచ్‌గా, రాష్ట్ర సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ఉన్నాడు చల్వాయికి చెందిన కోసర కృష్ణప్రసాద్.

చల్వాయికి చెందిన నారాయణస్వామి, రమాదేవిల ముగ్గురు కుమారుల్లో చిన్నవాడైన కృష్ణప్రసాద్ చిన్నతనంలోనే పాఠశాలలో వాలీబాల్ పట్ల చూపుతున్న ఆసక్తిని చూసి పీఈటీ రాములు గుర్తించి ప్రోత్సహించాడు. దీంతో పాటు గురువులు, తల్లి, సోదరులు, గ్రామస్తుల ప్రోత్సాహంతో ఉన్నతస్థాయికి చేరుకుని పలువురికి ఆదర్శంగా నిలవడంతో పాటు తన గ్రామంలో వాలీబాల్ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తున్నాడు. 1997లో జాతీయ స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికయి అక్కడి నుంచి జూనియర్ నేషనల్స్, జాతీయ పోటీలు, యూనివర్సిటీ పోటీలు, ప్రపంచ యూనివర్సిటీ పోటీలు, బీచ్‌వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. 2014లో లెవల్–1 ఇంటర్నేషనల్ వాలీబాల్ కోచ్‌పూర్తి చేసిన ఆయన గత సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర జట్టు కోచ్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. రక్షణశాఖలో స్పోర్ట్స్ కోటాలో 2005లోనే ఉద్యోగం సంపాదించాడు. నూతనంగా ఏర్పాటైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాలీబాల్ అభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తానని కృష్ణప్రసాద్ అంటున్నాడు.



కోసర కృష్ణప్రసాద్, తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ చీఫ్ కోచ్

కరాటేలో వేల మందికి శిక్షణ...

నర్సంపేట: కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సంపాదించుకున్నాడు..విధుల్లో చేరి పది సంవత్సరాల పాటు విధి నిర్వహణ చేపట్టాడు..కరాటేపై ఉన్న మమకారం ఉద్యోగాన్ని వదిలేలా చేసింది. 2000 సంవత్సరంలో ఉద్యోగం వదిలి కరాటే బాటపట్టాడు. నాటి నుంచి వేలమందికి శిక్షణ ఇస్తూ అనేక పతకాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాడు పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రచ్చ శ్రీనుబాబు. పట్టణానికి చెందిన శ్రీనుబాబు1981లో కరాటే నేర్చుకున్నాడు. 1984లో బుడోకాన్ ఇంటర్నేషనల్ నుంచి తొలిసారి బ్లాక్ బెల్ట్ సాధించాడు. కరాటేలో యువతీ, యువకులను తీర్చిదిద్ది బంగారు, వెండి, కాంస్య పథకాలను సంపాదించే విధంగా తయారు చేసి తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఆసియా లెవల్ పోటీల్లో రెఫరీగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు సాధిస్తున్నాడు. ప్రస్తుతం మిట్సుకాయా కాయ్ షిటోరియో కరాటే సంస్థకు తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్‌స్ట్రక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న శ్రీనుబాబు





సాధన చేస్తున్న శ్రీనుబాబు

జిల్లాలో కానరాని 'ధ్యాన్‌చంద్' వారసులు

వరంగల్‌స్పోర్ట్స్: ఆయన భారత క్రీడాలోకానికి దిక్సూచి. నాలుగు సార్లు ఒలంపిక్స్‌లో పతకాలను సాధించిన విశ్వవిజేత. భారత్ గర్వించదగ్గ క్రీడా దిగ్గజం అతనే హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్. జాతీయ క్రీడా దినోత్సవం క్రీడాకారులకు ఒక పండుగ రోజు. భారతరత్న, హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును (ఆగస్టు 29) దేశంలో క్రీడాదినోత్సవంగా జరుపుకుంటున్నారు.

డీఎస్‌ఏ నిర్లక్ష్యం: జాతీయ క్రీడా హాకీ పట్ల డీఎస్‌ఏ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్జున పిచ్చయ్య, ద్రోణాచార్య అవార్డు నాగపురి రమేష్ లాంటి అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన వరంగల్‌లో జాతీయస్థాయిలో రాణిస్తున్న హాకీ క్రీడాకారులు లేకపోవడం విశేషం. వరంగల్ జిల్లాలో ద్యాన్‌చంద్ వారుసులమని గర్వంగా చెప్పుకునే ఒక్కరిని తయారుచేయడంలో డీఎస్‌ఏ పూర్తిగా విఫలమైంది.

టోర్నమెంట్ల నిర్వాహణ శూన్యం..

డీఎస్‌ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌లు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేవు. తూతూ మంత్రంగా జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించినట్లు పత్రిక ప్రకటనలు ఇచ్చుకున్నాయే తప్పా.. చెప్పుకో దగ్గ కృషి చేయలేదనే తెలుస్తుంది.

హాకీ కోచ్ లేదు: డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలో షటిల్, టెన్నిస్, క్రికెట్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ కోచ్‌లు ఉన్నారు. కానీ హాకీ కోచ్ లేకపోవడం పట్ల హాకీకి డీఎస్‌ఏ ఇస్తున్న ప్రాధాన్యత అర్థమవుతుంది. కోచ్ లేనప్పుటికీ స్వంతంగా ప్రాక్టీస్ చేసే క్రీడాకారులకు సరైన మైదానం సైతం ఏర్పాటు చేయడంలో డీఎస్‌ఏ నిర్లక్ష్యం బాహాటంగానే కనిపిస్తుంది.

క్రీడా పోటీలను నిర్వహిస్తున్నాం...



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు జేఎన్‌ఎస్‌లో జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, హాకీ, షటిల్ పోటీలను నిర్వహిస్తున్నాం. వరంగల్ డీఎస్‌ఏలో హాకీ కోచ్ ఉన్నట్టుగా రికార్డుల్లోనే లేవు. నాకు తెలిసి గత దశాబ్దకాలంగా హాకీ కోచ్ లేదు. ఆ స్థాయిలో హాకీ టీంలు కూడా జిల్లాలో లేవనే చెప్పాలి.

– ధనలక్ష్మి, డీవైఎస్ఓ

సంక్షిప్తం

లూప్‌లైన్‌లో విరిగిన రైలు పట్టా



విరిగిన రైలు పట్టా

చిల్పూరు: చిన్నపెండ్యాల స్టేషన్ సమీపంలో గేటు 51 సిగ్నల్ పాయింట్ దాటాక వంద మీటర్ల దూరంలో లూప్‌లైన్‌లో పట్టా విరగడంతో డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి రైలును నిలిపివేశాడు. దీంతో పెనుప్రమాదం తప్పింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట నుంచి సికింద్రాబాద్‌కు బొగ్గులోడ్‌తో గూడ్సు రైలు వెళ్తోంది. అదే లైన్‌లో మరో ఎక్స్‌ప్రెస్ రైలు వస్తోంది. దీంతో గూడ్సు రైలును చిన్నపెండ్యాల సమీపంలో ఇటీవల వేసిన నాలుగో లూప్‌లైన్‌లోకి పంపించారు. ఎక్స్‌ప్రెస్ రైలు వెళ్లాక రైల్వే అధికారులు గూడ్స్ రైలుకు సిగ్నల్ ఇచ్చారు. కొద్దిగా ముందుకు వెళ్లగా ఒక్కసారిగా రైలు కుదుపు రావడంతో అప్రమత్తమైన డ్రైవర్ నిలిపివేసి అధికారులకు సమాచారం అందించాడు. ఈ మేరకు సిబ్బంది వచ్చి జాకీలతో పట్టాలకు క్లాంపులు బిగించి మరమ్మతులు చేశారు. ఈ ఘటనతో నాగావళి, భాగ్యనగర్ రైళ్లు ఆలస్యంగా నడిచాయి.

10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కేసముద్రం(మహబూబాబాద్): అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకుని సీజ్ చేసిన సంఘటన కేసముద్రం మండలంలోని అర్పనపల్లిలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన ప్రకారం..గ్రామానికి చెందిన గంధసరి సంతోష్, బోగ అనిల్ ఇంట్లో అక్రమంగా బియ్యం నిలవ్వలు ఉన్నాయన్న సమాచారం మేరకు, ఆదివారం రాత్రి పోలీసులు తనిఖీ చేశారు. ఈ మేరకు సంతోష్ ఇంట్లో 4 క్వింటాలు, అనిల్ ఇంట్లో 6 క్వింటాలు లభ్యమయ్యాయన్నారు. ఈ మేరకు బియ్యాన్ని సీజ్‌చేసి, ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అత్యవసర విభాగాలను పరిశీలించిన ఎంసీఐ ఇన్‌స్పెక్టర్

ఎంజీఎం: ఎంజీఎం ఆస్పత్రిలో ఎమర్జెన్సీ విభాగానికి నాలుగు సీజీ సీట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో సోమవారం ఆస్పత్రిలోని అత్యవసర విభాగాలను అహ్మదాబాద్‌కు చెందిన సమీరా ఫరేఖ్ అనే ఇన్‌స్పెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలించారు. మొదట క్యాజువాలిటీని పరిశీలించిన ఇన్‌స్పెక్టర్ ఆస్పత్రిలోని ఆర్ఐసీయూ, రేడియాలజీ, బ్లడ్‌బ్యాంక్, ఏఎంసీ, ఐఎంసీలతో అత్యవసర విభాగాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అత్యవసర విభాగాల పరిస్థితి ప్రిన్సిపాల్ వి.చంద్రశేఖర్, ఆర్ఎంఓ శివకుమార్ ఆమెకు పూర్తిగా వివరించారు.

కేయూలో న్యాక్ బృందం పర్యటన

- వివిధ విభాగాలను పరిశీలించిన పీర్ కమిటీ సభ్యులు
- ఎన్సీ గౌతమ్ నేతృత్వంలో మూడు బృందాలుగా ఏర్పడి తనిఖీలు
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన వీసీ
- ఐదేళ్ల ప్రగతిపై వివరణ
- నేడు, రేపు కొనసాగనున్న పరిశీలనలు



న్యాక్ బృందానికి స్వాగతం పలుకుతున్న కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న



ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న న్యాక్ బృందం

కేయూ క్యాంపస్:

కాకతీయ యూనివర్సిటీలో నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్) పీర్ కమిటీ బృందం సోమవారం సందర్శించింది. మధ్యప్రదేశ్ మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్సీ గౌతమ్ నేతృత్వంలో ఏడుగురు సభ్యుల బృందం ఉదయం 10 గంటలకు కేయూకు చేరుకుంది. క్యాంపస్‌లోని పరిపాలనా భవనం ఎదుట ఎన్‌సీసీ విద్యార్థులు గౌరవ వందనం నిర్వహించారు. అనంతరం కమిటీ హాల్‌లో గత ఐదేళ్లుగా సాధించిన యూనివర్సిటీ ప్రగతిని, విద్యాపరమైన తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీసీ ప్రొఫెసర్ ఆర్.సాయన్న న్యాక్ బృందానికి వివరించారు. అనంతరం న్యాక్ పీర్ టీం మూడు బృందాలుగా విడిపోయి వివిధ విభాగాలను సందర్శించారు. ఆయా విభాగాల అధిపతులు తమతమ విభాగాల్లో విద్యాపరమైన , పరిశోధనలు, ప్రాజెక్టులు, పీహెచ్‌డీలు ఎన్ని అవార్డు అయ్యాయో తదితర అంశాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. న్యాక్ బృందాల సభ్యులు ఆయా విభాగాల్లో ఎంత మంది విద్యార్థులున్నారు. అధ్యాపకులు ఎంత మంది పనిచేస్తున్నారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్లు ఏమైనా వచ్చాయా. పీహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు ప్రస్తుతం ఏమి చేస్తున్నారో ఏమైనా వివరాలు ఉన్నాయా ఇలా అనేక ప్రశ్నలు సంధించారు. వివిధ విభాగాల్లో స్పెషల్ అసిస్టెంట్స్ ప్రోగ్రాం(సాప్) కింద చేపట్టిన కార్యక్రమాలు ఏమేమి చేశారో న్యాక్ బృందాలు అడిగి తెలుసుకున్నాయి. విద్యార్థులు ప్రాక్టికల్స్‌ను నిర్వహిస్తుండగా వారివద్దకు వెళ్లి ఏమేమి ప్రాక్టికల్స్ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయానికి వెళ్లి అక్కడ విద్యార్థులకు ఎలాంటి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. మహిళా అధ్యయన కేంద్రం, ఫారిన్ రిలేషన్స్ ఆఫీస్, ఎన్ఎస్ఎస్, స్టాటిస్టిక్స్ విభాగాలను , యోగా సెంటర్‌ను, పరీక్షల విభాగంను సందర్శించి పరిశీలించారు. సాయంత్రం 6గంటలకు విద్యార్థులు, అధ్యాపకులతో, ఉద్యోగులతోన గావేర్వేరుగా న్యాక్ బృందం భేటి అయింది. అలాగే కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల సెమినార్ హాల్‌లో పూర్వ విద్యార్థుల, తల్లిదండ్రులతో, పురప్రముఖులతో న్యాక్ బృందం సభ్యులు సమావేశమయ్యారు. కేయూ పూర్వ విద్యార్థులుగా మహబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ ఆజ్మీరా సీతారాంనాయక్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె సీతారామారావులు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ పాల్గొని మాట్లాడారు. న్యాక్ టీం సందర్శనంలో పలు విభాగాల్లో రెగ్యులర్ అధ్యాపకుల కొరత ఉన్నట్లు టీం దృష్టికి వెళ్లింది. న్యాక్ టీం పీర్ కమిటీలో సభ్యులుగా మధ్యప్రదేశ్‌లోని దేవి అహిల్య విశ్వవిద్యాలయ ఇండోర్, హెడ్ స్కైల్ ఆఫ్ సోషల్ సైన్స్ డాక్టర్ కాన్హాయా అహుజా, రాజాస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హెడ్‌ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యూకేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ సైకాలజీ, డైరెక్టర్ పీజీస్కూల్ హ్యూమనిటీస్ డాక్టర్ ఏవీ సింగ్ మాద్నావత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా, అవధ్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్‌మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం డీన్ ప్రొఫెసర్ హెచ్‌పి పాండే, చండీఘర్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ సంజీవ్‌పూరి, న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫార్మస్ కాలేజీ విభాగం విభాగ అధిపతి ప్రొఫెసర్ వై కె గుప్తా ఉన్నారు. ఈటీం మెంబర్ కో ఆర్డినేటర్‌గా పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్‌అండ్ ఇంజనీరింగ్ విభాగం మాజీ డీన్ మాజీ విభాగం అధిపతి ప్రొఫెసర్ గౌతమ్ సన్యాల్ ఉన్నారు. రాత్రి క్యాంపస్‌లోని ఆడిటోరియంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా కెమిస్ట్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు, ఇంగ్లీష్, కేయూ అడ్మిషన్ల డైరెక్టరేట్, యూనివర్సిటీల్లో హాస్టళ్లను, యూనివర్సిటీ హెల్త్‌సెంటర్‌ను , స్పోర్ట్స్ బోర్డు తదితర విభాగాలను ఈనెల 29న న్యాక్ బృందం పరిశీలించనున్నది.



పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలుసుకుంటున్న న్యాక్ పీర్ టీం బృందం



మాట్లాడుతున్న ఎంపీ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

జనగామ: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ శ్రీ దేవసేన సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం జేసీ వనజాదేవి, డీఆర్డీఓ మేకల జయచంద్రారెడ్డితో కలిసి కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్ సెల్‌లో వచ్చిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు. సమస్యలు పరిష్కరించాలని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గ్రీవెన్స్ సెల్‌లో మొత్తం 82 ఫిర్యాదులు అందాయి. జనగామ మండలం ట్యాక్యా తండాకు చెందిన రమావత్ శంకర్ పాడి పరిశ్రమను పెంచుకు నేందుకు గిరిజన సహకార సంస్థ ద్వారా రూ.5 లక్షలు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. బచ్చన్నపేట మండలం పడమటికేశ్వాపూర్ శివారు జయాల చెరువులో దేవాదుల నీటిని నింపాలని రైతు జంగిటి నాంపల్లితోపాటు మరో పదిమంది విజ్ఞప్తి చేశారు. చెరువు శిఖం కేవలం కేవలం రెండు ఎకరాలకు పైగా ఉండగా మిగతా భూమి రైతుల పేరున ఉందన్నారు. ఖరీఫ్‌లో వంద ఎకరాలకు పైగా వరి సాగు చేసుకున్నామని, దేవాదుల నీటితో చెరువును నింపే ప్రయత్నం చేస్తే నష్టపోతామని తెలిపారు. గత ఏడాది పరిహారం ఇప్పటి వరకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జనగామ జిల్లాతోపాటు పట్టణంలోని ద్విచక్ర వాహనం, ఆటో మెకానిక్‌లకు శాశ్వత స్థలాన్ని కేటాయించే విధంగా చూడాలని కలెక్టర్‌కు సంఘం అధ్యక్షుడు ఎండీ.మహిమూద్, ఉపాధ్యక్షుడు నర్సింహులు, ప్రధాన కార్యదర్శి రమేష్ వినతి పత్రం అందించారు. రోడ్డు విస్తరిస్తే జిల్లా కేంద్రంలోని 30 మంది కార్మికులు ఉపాధి రోడ్డుపడే అవకాశం ఉందని, ప్రభుత్వ స్థలం చూపిస్తే అక్కడే దుకాణాలను ఏర్పాటు చేసుకుంటామని కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు యాదయ్య, వీరూనాయక్, దామోదర్, రుక్మిణి, శ్రీనివాస్, గట్టుమల్లు, రవికుమార్ ఉన్నారు.



వినతిపత్రాన్ని స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీ దేవసేన

పాలవ్యాన్ల టెండర్లు ఖరారు


హన్మకొండచౌరస్తా: హన్మకొండ ములుగు క్రాస్‌రోడ్ సమీపంలోని విజయ డెయిరీలో సోమవారం పాలవ్యాన్ల టెండర్లను ఖరారు చేశారు. డెయిరీ నుంచి పాల ఉత్పత్తులను ఆయా ప్రాంతాలకు చేరవేయడంతో పాటు పాడి రైతుల నుంచి సేకరించిన పాలను డెయిరీకి తీసుకొచ్చేందుకు వాహన యాజమాన్యాల నుంచి టెండర్లకు దరఖాస్తులు ఆహ్వానించారు. దీంతో డెయిరీ పరిధిలోని భూపాలపల్లి, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, మహబూబ్‌బాద్ జిల్లాల పరిధిలో 81 రూట్లకు గాను 99 మంది టెండర్లు వేసినట్లు డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ పి చంద్రశేఖర్ తెలిపారు. టెండర్ల ప్రక్రియపై ఆయా వాహన యాజమాన్యాలకు అనుమానాలు రావద్దనే ఉద్దేశ్యంతో వారి మధ్యనే టెండర్ బాక్సును తెరిచామని తెలిపారు. తక్కువ కోడ్ చేసిన వాహనాలకు టెండర్లు ఫైనలైజ్ చేసినట్లు డీడీ తెలిపారు. రాత్రి వరకు కొనసాగిన టెండర్ల ప్రక్రియలో డెయిరీ మేనేజర్ శ్రవణ్, జూనియర్ మేనేజర్ అశోక్, సిబ్బంది భవాని, సునీత పాల్గొన్నారు.



టెండర్‌బాక్సును ఓపెన్ చేస్తున్న విజయ డెయిరీ డీడీ చంద్రశేఖర్



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు :

రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచేయని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్ట నష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్‌వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలను దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.



వెండితెర



జనగామ
కృష్ణ కళామందిర్ :
జయ జానకి నాయక
దేవీ : లై
స్వర్ణకళామందిర్ : అర్జున్‌రెడ్డి

వైద్య సమాచారం

జనగామ: ఏరియా ఆస్పత్రిలో నేడు డ్యూటీ డాక్టర్ సుగుణాకర్‌రాజు ఉదయం 9 నుంచి మ రుసటి రోజు ఉదయం 9గంటల వరకు అందుబాటులో ఉంటారని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్ తెలిపారు.

రోడ్డుపైనే మురుగునీరు



జనగామ: జిల్లా కేంద్రం అంబేడ్కర్ నగర్‌లోని మజీద్ ఆవరణలో మురికి నీరు రోడ్డుపైకి చేరుతుంది. చిన్నపాటి వర్షానికే కాలనీ దుర్గంధంగా మారిపోతుందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వ్యాక్సిన్‌తో వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుంది



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

జనగామ అర్బన్: పదిహేనేళ్ల లోపు పిల్లలు, విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ వేయించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని లయన్స్ మాజీ జిల్లా గవర్నర్ డాక్టర్ లవకుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక ఎస్పీఆర్ కిడ్స్ స్కూల్‌లో సోమవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ మీలినియం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు కర్రె శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మాజీ రిజీనల్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి, జోన్ చైర్మన్ గంధమల్ల భిక్షపతి, మాజీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ లక్ష్మన్, వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్, ఏఓ వీరేందర్, పాల్గొన్నారు.

రుణాలు మంజూరు చేయాలి

తరిగొప్పుల: 2015–16 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కింద ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సోమవారం స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంకు ఎదుట లబ్ధిదారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 42 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, మూడేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క లబ్ధిదారుడికి రుణాలు మంజూరు చేయలేదని అన్నారు. మొదట ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయక పోగా 2016–17 సంవత్సరానికి లబ్ధిదారులను ఎంపిక చేశారని మళ్లీ 2017–18కి గాను నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. లబ్ధిదారులు జయరాజు, దాసు, జోసఫ్, బండ ప్రసాద్, బాలయ్య, కిష్టయ్య, పోషయ్య పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

జనగామ అర్బన్: పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెండెల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బైక్ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పరుశరాములు, అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దాపురం రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఉసేన్ రియాజుల్లా తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు శివగారి కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో మాట్లాడారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నూకల ఎల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, కార్యదర్శి దేవేందర్, కేదారేశ్వరయ్య, కేశవరావు, ప్రవీణ్‌కుమార్, రాజిరెడ్డి, ప్రశాంత్, నర్సింహులు, యాదయ్య, పరంధాములు పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

జనగామ అర్బన్: జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కమిషనర్ ఈశ్వరయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. చైర్మన్ ప్రేమలతారెడ్డి అధ్యక్షతన నిర్వహించే కార్యక్రమానికి సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

కేటీఆర్ రాజీనామా చేయాలి

జనగామ అర్బన్: సిరిసిల్ల జిల్లా నేరేళ్ల గ్రామంలో దళితులు, బలహీనులపై టీఆర్‌ఎస్ ప్రభుత్వం దాడిని భారతీయ జనతా దళిత మోర్చా తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ సీనియర్ నాయకులు ఉడుగుల రమేష్, మోత్కుపల్లి ఆగయ్య, మహంకాళి హరిశ్చంద్ర గుప్త అన్నారు. నేరేళ్ల ఘటనను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో సోమవారం ఒక్క రోజు దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న బీజేపీ, బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ దాడికి కారకులైన జిల్లా ఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని నియోజకవర్గానికి ప్రాధాన్యం వహిస్తున్న మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమండ్ చేశారు. కార్యక్రమానికి దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు కొలిపాక సుధాకర్ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి కుంటి రాంచందర్, దేవరాయ ఎల్లయ్య, గుర్రంబాబు, గండి శ్రీను, లక్ష్మయ్య, మహేష్, అశోక్, బాబు, యాకయ్య, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు రమేష్

రికార్డులు సరిగా ఉంటే తగాదాలు ఏర్పడవు

తరిగొప్పుల: భూమి రికార్డులు సరిగా ఉన్నప్పుడే ఈ విషయంలో ఎలాంటి తగాదాలు ఏర్పడవని తహసీల్దార్ మహ్మద్ సలీం అన్నారు. సోమవారం మండలంలోని సోలిపూర్‌లో తెలంగాణ రెవెన్యూశాఖ అధ్వర్యంలో మన భూమి–మన రికార్డు (భూమి హక్కుల రికార్డుల శుద్ధీకరణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల బతుకులు, జీవనాధారం వ్యవసాయంపై ఆధారపడి ఉందన్నారు. భూమి రిజిస్టర్ చేసుకొని ఉంటే బ్యాంకులో రుణాలు పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. సర్పంచ్ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు పహాణిలోని తప్పులు సరి చేసుకోవడానికి ఇది మంచి అవకాశమని దీన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెవిటి అజయ్, గిర్దావర్ వంశీకృష్ణ, వీఆర్‌ఓలు జయాలు, అంజయ్య, గంగరాజు, రవి, టీఆర్‌ఎస్ నాయకులు వంగ రామరాజు, సాయిల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా నవరాత్రి ఉత్సవాలు



జనగామ:శ్రీనగర్‌కాలనీలో..



జనగామలో పూజలు చేస్తున్న భక్తులు

జనగామ:

జిల్లా కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కురుమవాడ, నెహ్రూపార్కు, పాత బీటుబజార్, జీఎంఆర్ కాలనీ, గుండ్లగడ్డ, గిర్నిగడ్డ, ఏరియా ఆస్పత్రి, మునిసిపల్, లక్ష్మి గణపతి ఆలయం, బొర్ర వెంకయ్య, మహంకాళి ఆలయం, ఈ సేవా కేంద్రం, శ్రీ నగర్ కాలనీ, బాలాజీ నగర్ తదితర కాలనీల్లో బొజ్జగణపయ్య నవరాత్రోత్సవాలు అంబరాన్నంటుతున్నాయి.

జిల్లా కేంద్రంలో టీడీపీ సంబురాలు

జనగామ అర్బన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపొందిన నేపథ్యంలో జనగామలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సంబురాలు నిర్వహించుకున్నారు. దుర్గాప్రసాద్, నవీన్, ఎస్.కె. రాజు, బాలరాజు, బాబు, మైసయ్య, నవీన్ పాల్గొన్నారు.

సుగుణమ్మ సేవలు చిరస్మరణీయం

జనగామ అర్బన్: మహిళా సమస్యలపై నిరంతరం పోరాడిన సుగుణమ్మ సేవలు చిరస్మరణీయమని సీపీఎం మండల కార్యదర్శి పొత్కనూరి ఉపేందర్ అన్నారు. మండలంలోని వడ్లకొండకు చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు ఏశబోయిన సుగుణమ్మ (52) సోమవారం మృతి చెందగా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆమె పార్థివ దేహంపై ఎర్రవస్త్రం కప్పి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీనియర్ నాయకుడు సత్యనారాయణ, మిట్యానాయక్, గ్రామ కార్యదర్శి డి.సికిందర్, పుట్టల సుదర్శన్, బొట్టుసురి, కొంరయ్య, సత్తయ్య, యశోద, సునీత, లక్ష్మీ, విజయ ఉన్నారు.

గ్రామాలను సందర్శించిన ఎంపీడీఓ

జనగామ అర్బన్: మండలంలోని అడవికేశ్వాపూర్, గోపిరాజు పల్లి గ్రామాలను సోమవారం ఎంపీడీఓ మహ్మద్ హసీం సందర్శించి మాట్లాడుతూ హరితాహారం కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఏపీఓ భిక్షపతి, టీఏ రవీందర్, ఎఫ్ఏ సరిత ఉన్నారు.

ఇంటర్వ్యూ





ఇమ్మడి వీరభద్రరావు
అంశం : శాంతిభద్రతలు
ఎస్సై, నర్మెట

నర్మెట :

ప్రశ్న: గణేష్ నవరాత్రుల సందర్భంగా బందోబస్తుపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు చేశాం. రాత్రి పది గంటల లోపు కార్యక్రమాలు ముగించుకోవాలి.

ప్రశ్న: గుడుంబా నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: గుడుంబా నియంత్రణలో 90 శాతం వరకు నియంత్రించాం. ఇంకొంత మేరకు కొన్ని పండుగుల సందర్భంగా అక్కడక్కడ కనిపిస్తోంది. వాటిపై చర్యలు తీసుకుంటున్నాం.

ప్రశ్న: గుట్కాలను పూర్తి స్థాయిలో నియంత్రించారా?

జవాబు: మండలంలో 95 శాతం గుట్కాలను నియంత్రించాం. ఆయా గ్రామాల్లోని యువతను చైతన్య పరుస్తున్నాం. సిబ్బంది గుట్కాల నియంత్రణపై ప్రత్యేక ప్రత్యేక దృష్టి సారించారు.

ప్రశ్న: ఖాళీ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి, ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: నిజమే. మండల కేంద్రంలోని విద్యాసంస్థల ఆవరణ, వారాంతపు సంతలో రాత్రి వేళ మద్యం సేవిస్తున్నట్లు సమాచారం రావడంతో నిఘా పెంచాం.

ప్రశ్న: చౌరస్తాను ప్రైవేట్ వాహనాలు, చిరువ్యాపారులు ఆక్రమించుకోవడంతో ప్రయాణికులు ఇబ్బందులపై చర్యలు ఏమిటి ?

జవాబు: ప్రయాణికులను తరలించే ఆటోలు, జీపులు చౌరస్తాలో నిలపడంతో కొంతమేర ఇబ్బంది కలుగుతోందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. చిరువ్యాపారులకు గ్రామపంచాయతీ వారు వేరే స్థలాన్ని కేటాయించాలని కోరాం.

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
1) కాస్మిక్ కిరణాలు 2) డైనమైట్
3) డైనమో 4) పెన్సిలిన్

2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
1) 365 రోజులు 2) 30 రోజులు
3) ఒక రోజు 4) 12 గంటలు

3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
1) కింది వాతావరణం చల్లబడటం
2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
3) ఉపరితల వాతావరణం చల్లబడటం
4) కింది వాతావరణం వేడెక్కడం

4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
1) బలం 2) గాఢత
3) ద్రవ్యరాశి 4) ఘనపరిమాణం

5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) శూన్యంగా ఉంటుంది
4) స్థిరంగా ఉంటుంది

6. కంప్యూటర్లలోని సమాకలన(**integrated circuit**) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
1) ఇనుము 2) మెగ్నీషియం
3) అల్యూమినియం 4) సిలికాన్

7. 'దృశా తంతువులు' (**Optical fiberes**) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
1) వక్రీభవనం
2) సంపూర్ణాంతర పరావర్తనం
3) వికిరణం 4) వివర్తనం

8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
2) విశ్వం 3) నేరం
4) రాత ప్రతులు

9. ఘర్షణ..?
1) గతి త్వరణాన్ని పెంచుతుంది
2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు

10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
1) ఎరుపు 2) నలుపు
3) నీలం 4) తెలుపు

11. 'డయోడ్'(**Diode**) ఉపయోగం ఏమిటి?
1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
2) విద్యుద్విశ్లేణకు (Electrolysis)
3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి

12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?



జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం

1) క్రిట్రాన్ 2) MOSFET
3) ఘనస్థితి రిలే 4) సాలినాయిడ్

13. వజ్రం దేని రూపాంతరం?
1) సిలికాన్ 2) కార్బన్
3) హైడ్రోజన్ 4) సోడియం

14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
1) ఇనుము 2) కార్బన్
3) సిలికాన్ 4) సోడియం

15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
1) అతినీలలోహిత కిరణాలు
2) మైక్రో తరంగాలు
3) పరారుణ వికిరణం
4) రేడియో పౌనఃపున్య వికిరణాలు

16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
1) పాలి ఇథిలిన్ 2) పాలి సిలికాన్
3) పాలి వినైల్ క్లోరైడ్
4) పాలి బ్యుటెన్

17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
1) పొటాషియం క్లోరైడ్
2) సెల్యూలోజ్ నైట్రేట్
3) పొటాషియం నైట్రేట్
4) సెల్యూలోజ్ అసిటేట్

18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు

19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
1) 1 2) 2 3) 3 4) 2, 3

20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
1) బెర్నౌలీ సిద్ధాతం
2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
3) పాస్కల్ సూత్రం
4) ఆర్కిమెడిస్ సూత్రం

21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
1) మైక్రో తరంగాలు
2) పరారుణ తరంగాలు
3) శబ్ద తరంగాలు
4) అతిధ్వని తరంగాలు

22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
1) అనునాద శబ్దం
2) సంపోషక వ్యతికరణం
3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
4) శబ్ద పరావర్తనం

23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
1) ఎరుపు 2) తెలుపు
3) ఆకుపచ్చ 4) ఎరుపు లేదా తెలుపు

24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
1) అనుదైర్ఘ్య తరంగాలు
2) తిర్యక్ తరంగాలు 3) స్థిర తరంగాలు
4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

REAL NUMBERS

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

a = bq + r, o ≤ r ≤ b

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, 225 = 135 × 1 + 90

Since the remainder 90 ≠ 0, we apply the division lemma to 135 and 90, to get 135 = 90 × 1 + 45

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get 90 = 45 × 2 + 0

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since o ≤ r < 3, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now$(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

పదో తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number *x*, we factorize it as

$x = p_1 p_2 ... p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \leq p_2 \leq ... \leq p_n$

Ex: 156 = 2 × 2 × 3 × 13

$= 2^2 \times 3^1 \times 13^1$

3825 = 3 × 3 × 5 × 5 × 17

$= 3^2 \times 5^2 \times 17$.

1. Express each of the following number as a product of its prime factors.

i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) 5005 = 5 × 7 × 11 × 13

ii) 7429 = 17 × 19 × 23

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

z = 5 × 7 = 35

y = 2 × z = 2 × 35 = 70

x = 2 × y = 2 × 70 = 140.

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore

MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
a) Five b) Four c) Two
d) None e) Three

2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
a) T b) R c) S
d) Q e) None of these

Key with Solutions


(1-5)

Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple


1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;
From statement 3,




7) c;
From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c





3. Which of the following location P wants to see?
a) Akshardham
b) Kapaleeshwarar temple
c) Konark Sun temple
d) Trimbakeshwar temple
e) None of these

4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
a) Trimbakeshwar temple
b) June c) U d) T
e) Shiridi temple

5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
a) August b) February
c) July d) September
e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
1: No L is B. No B is a C. Some C are P.
2: All L are B. All B are C. No C is P.
3: All L are B. No B is a C. Some C are P.
4: All L are B. No B is a C. No C is P.
5: All L are B. All B are C. Some C are P.
Conclusions:
I: No L is a C II: Some P is C.
a) Only Statements 1 and statement 2
b) Only Statement 2
c) Only Statement 3
d) Only Statement 4
e) Only Statement 5

7. ***Statements:***
1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
Conclusions:
I: Some Viruses are Debug is a possibility.
II: Some Bugs are not Computers
a) Only Statements 1 and statement 2
b) Only Statements 2 and statement 3
c) Only Statements 3 and statement 5
d) Only Statements 4 and statement 5
e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
I: Some T is R. II: Some U is P.
Statements:
a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
e) None of these.

9. ***Conclusions:***
All F are G. Some C is Q
Statements:
a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
e) None of these.

10. ***Conclusions:***
I: Some B is E. II: No E is F.
Statements:
a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
a) Floor 7 b) Floor 6 c) Floor 3
d) Floor 2 e) Floor 1

12. Who among the following is the chef?
a) D b) B c) A
d) C e) H

13. How many persons live between H and the Lawyer?
a) One b) Two c) Three
d) Four e) More than four

14. Who among the following lives just above the doctor?
a) Teacher b) Manager
c) Chef d) Engineer
e) Nobody, he lives on the top floor

15. What is the profession of the person who lives on floor 6?
a) Engineer b) Manager
c) Businessman
d) Lawyer e) Chef


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వృండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాలలాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ఫ్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్తైర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వవార్' ఖగోళ రాశి దాదాపు ఫ్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ఫ్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



సెప్టెంబర్ 1 నుంచి 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

హన్మకొండ చౌరస్తా: ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో.. మన దైనందిన జీవితానికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతేకాదు సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా...ఏ రంగంలో అవకాశాలు అందుకోవాలన్నా... కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నా... ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగల గడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అంతర్జాతీయ భాష ఇం గ్లిష్‌లో మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు 'సాక్షి' ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న 'సాక్షి' ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధన ద్వారా తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో భాగంగా... స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్చారణ, మాట్లాడడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామ ర్‌పైనా అవగాహన కలిగిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీ రియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారి కి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

కోర్సు కొత్త బ్యాచ్ ప్రారంభ తేదీ : 01-09-2017
వేళలు : సాయంత్రం 5-00 గం॥ల నుంచి 7-00 గం॥ల వరకు
కోర్సు ఫీజు : రూ. 3,900
వివరాలకు ఫోన్ నంబర్ : 96035 33300, 95055 14424 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ)లో లేదా sakshiedge@gmail.comకు మెయిల్ చేయొచ్చు.

Classes at : SHINE HIGH SCHOOL,
Near Life Line Hospital,, Old Bus Depot Road,
Ramnagar, Hanamkonda.

Registration at : SAKSHI CITY OFFICE,
Advocates Colony-1,
Near S.R. Womens Degree College, Hanamkonda.

'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

హన్మకొండ చౌరస్తా: 'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఆసక్తి గల మహిళలు ఈనెల 30వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. హన్మకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ-ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేనెడ్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ: ఓపెన్ పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ యాదయ్య తెలిపారు. జిల్లాలోని ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలకు సోమవారం ఓరియంటేషన్ తరగతులను నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ మురాల శంకర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డీఈఓ పాల్గొని మాట్లాడారు. అపరాధ రుసుము లేకుండా సెప్టెంబర్ 4వ తేదీ వరకు, సెప్టెంబర్ 14 వరకు పదో తరగతికి రూ.100, ఇంటర్మీడియట్‌కు రూ.200తో అడ్మిషన్ పొందవచ్చన్నారు. జిల్లా అబ్జర్వర్ మాధవి, డీసీఈబీ కార్యదర్శి రాంథన్, ఎంఈఓ బద్రోద్దీన్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రకాశం, సంపత్, సురేందర్‌రెడ్డి, కనకయ్య, మధుసూదన్, ఎన్.కనకయ్య ఉన్నారు.

నేడు ప్రపంచ జానపద దినోత్సవం : కలెక్టర్

జనగామ: ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలో జాతర నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ దేవసేన అన్నారు. జనగామలో సోమవారం ఆమె మాట్లాడుతూ జిల్లాగా ఏర్పడిన తర్వాత జనగామలో మొదటిసారి నిర్వహించనున్నట్లు వివరించారు. జూబ్లీగార్డెన్‌లో సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కళాకారులతో కలిసి రైల్వే స్టేషన్ నుంచి జూబ్లీ గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

- పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు

జనగామ: పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లా ప్రజలు కలిసికట్టుగా ముందుకు వచ్చారని సీపీ సుధీర్‌బాబు అభినందించారు. వినాయక చవితి వేడు కల సందర్భంగా సోమవారం డీసీపీ తేజావత్ వెం కన్నతో కలిసి సీపీ ఆయా మండపాలను సందర్శించారు. అనంతరం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మట్టి, చిన్న వినాయకులను నిమజ్జనం చేసేందుకు నెల్లుట్ల చెరువులో ప్రత్యేక ఏర్పాటు చేస్తామని తెలిపారు. భారీ గణపతుల కోసం క్రేన్లను తెప్పిస్తామని వివరించారు. ఎలాంటి గొడవలు, అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిమజ్జనం రోజు చీకటి పడే లోపే కార్యక్రమం పూర్తి చేసుకునే విధంగా ప్రణాళిక వేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఏసీపీలు పద్మనాభరెడ్డి, సంజీవరావు, సీఐలు ముష్క శ్రీనివాస్, తిరుపతి ఉన్నారు.


మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

ఘన్‌పూర్ రిజర్వాయర్ సందర్శన

స్టేషన్‌ఘన్‌పూర్: విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశాల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా పోలీసులు తగిన ఏర్పాట్లు చేయాలని సీపీ సుధీర్‌బాబు ఆదేశించారు. ఘన్‌పూర్ శివారు కొత్తపల్లి క్రాస్‌రోడ్డు సమీపాన ఉన్న రిజర్వాయర్‌ను ఘన్‌పూర్ ఏసీపీ పుల్లా సంజీవరావుతో కలిసి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లోతుగా ఉన్న ప్రాంతంలోకి ఎవరినీ వెళ్లనీయొద్దని, తక్కువ లోతు ఉన్న ప్రాంతంలోనే నిమజ్జనాలు చేయాలని, గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.


డిమాండ్ మేరకు పుస్తకాలు అందజేస్తాం

లింగాలఘణపురం: పాఠకుల డిమాండ్ మేరకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ అన్నారు. మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు పాఠకులు పోటీ పరీక్షలకు అనువైన పుస్తకాలను అందించాలని కోరగా కార్యదర్శి స్పందించారు. పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాల జాబితాలను అందజేయాలని, ఆయా గ్రంథాలయాల్లో తెలియజేస్తే ఆ జాబితా ప్రకారం నూతన పుస్త కాలను కొనుగోలు చేస్తామని చెప్పా రు. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి రాగల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను అందజేయాలని, మహనీయుల చరిత్ర పుస్తకాలను అందజేయాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పద్మజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ఏకనాథం 6 నుంచి 10 తరగతి వరకు పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు.


జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



నాణ్యతా లోపంతో రోడ్డు పనులు



పాలకుర్తి: ఈ ఫొటోలో కనిపిస్తున్నది తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంలో నూతనంగా వేస్తున్న రోడ్డు నిర్మాణం పనులు. అయితే ఈ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు రోడ్డు నిర్మాణంలో నాణ్యతను పరిశీలించి పనుల్లో నాణ్యత లోపం లేకుండా పనులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9989758015

పట్టుదలతో ఆడి.. పతకాలు తెచ్చి..



జాతీయ అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన మాటేడు పాఠశాల బాలికలను అభినందిస్తున్న ఉపాధ్యాయులు



కంఠాయపాలెంలో వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

ఖేల్

- నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో మాటేడు విద్యార్థుల ప్రతిభ
- కేరళ, పుణేలో జరిగిన జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం

తొర్రూరు రూరల్: అరకొర వసతులు, వేదించే సమస్యల నడుమ విద్యాభ్యాసం సాగించే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనుబరుస్తున్నారు. క్రీడల్లో పాఠశాల స్థాయిలో విజయకేతనం ఎగురవేసి, జిల్లా పోటీల్లో పలు పాఠశాలలను వెనక్కినెట్టి, రాష్ట్ర స్థాయిలో మండల విద్యార్థులు మెరిశారు. చిరుతలాంటి పరుగుతో రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో ముందు వరుసన నిలిచారు. జాతీయ స్థాయికి ఎంపికై ప్రభుత్వ పాఠశాలకు వన్నె తెచ్చారు. ప్రతిభలో తామెవరికి తక్కువ కాదని నిరూపించారు. తొర్రూరు మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

మాటేడు విద్యార్థులు...మరో పీటీ ఉషలు

తొర్రూరు మండల కేంద్రానికి మూడు కిలో మీటర్ల దూరంలో మాటేడు గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాల ఉంది. నిత్యం తరగతుల్లో విద్యను నేర్చుకోవడంతో పాటు సాయం సమయాన క్రీడల్లో శిక్షణ పొందడం ఇక్కడి విద్యార్థులకు నిత్యకృత్యం. దేహదారుడ్యాన్ని, ఆరోగ్యాన్ని కాపాడేందుకు అథ్లెటిక్స్ ఉపయుక్తంగా ఉంటుందని భావించిన పాఠశాల వ్యాయామ ఉపధ్యాయురాలు అందె మంజుల విద్యార్థులకు ఆ విభాగంలో గత కొన్నేళ్లుగా శిక్షణ అందిస్తుంది. విద్యార్థుల్లో ప్రతిభను తట్టి లేపుతోంది.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక..

– గత ఏడాది కేరళలో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో పాఠశాల విద్యార్థిని జాటోతు శిరీష పాల్గొని ప్రతిభ చాటింది. లాంగ్‌జంప్‌లో ప్రతిభకు గాను నేషనల్ సర్టిఫికెట్‌ను సాధించింది.

– గత ఏడాది నవంబర్‌లో పూణేలో జరిగిన జాతీయ పరుగు పందెంలో పాఠశాల విద్యార్థిని ప్రవలిక హైజంప్‌లో సత్తా చాటింది. అంతకు ముందు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జాతీయ పోటీల్లో పాల్గొంది.

– ఈ ఏడాది ఫిబ్రవరిలో గుజరాత్‌లో జరిగిన నేషనల్ అథ్లెటిక్స్ మీట్‌లో పాఠశాల విద్యార్థిని పులుగుజ్జ సంధ్య ట్రిపుల్ జంప్ పోటీల్లో పాల్గొని ఔరా అనిపించింది. అంతకుముందు రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం షాహిన్ సుల్తానా, పీఈటీ మంజుల, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది.

– దాంతో పాటు మండలంలోని కంఠాయపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్‌లో సత్తా చాటుతున్నారు. గత ఏడాది కర్ణాటక రాష్ట్రంలోని గుల్‌బర్గాలో జరిగిన వాలీబాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు సోని, సంఘవిలు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె నర్సయ్య శిక్షణలో రాటుదేలిన విద్యార్థుల ప్రతిభకుగాను మెడళ్లు అందుకున్నారు.

న్యూస్ బాక్స్

సేంద్రియ వ్యవసాయంతో ప్రయోజనాలు



రైతులకు ఆర్గానిక్ డ్రమ్స్ పంపిణీ చేస్తున్న లోడీ డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్

దేవరుప్పుల: సేంద్రియ వ్యవసాయంతో రైతులు బహుళప్రయోజనాలు పొందవచ్చని లోడీ సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ విజయ్‌పాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని లోడీ సంస్థ కార్యాలయంలో పలు గ్రామాల రైతులకు ఉచితంగా ఆర్గానిక్ డ్రమ్స్, కూరగాయాల విత్తనాలు పేరామోనోట్రాప్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వల్ల తాత్కాలిక ప్రయోజనాలు తప్ప భవిష్యత్తులో భూసారం తగ్గి కనీస పంటల సాగు చేయని దుస్థితులు వస్తాయని, భూసారం పెంచేందుకు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేసి రైతులు ఆర్థికంగా బలపడడమేగాక ఆరోగ్యకరమైన ఆహారపదార్థాల ఉత్పత్తులను దిగుమతి పెంచాలని సూచించారు. కార్యక్రమంలో లోడీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఎస్ సతీష్‌రెడ్డి, మండల కో ఆర్డినేటరు పి శౌరెడ్డి, ఎల్ వీరబాబు, యానిమేటర్ బి యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలి

దేవరుప్పుల: గ్రామీణ ప్రాంత కూలీల సంక్షేమం కోసం పోస్టాఫీస్‌ల ద్వారానే ఉపాధి వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సింగారపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆ సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీల వేతనాలను బ్యాంకుల ద్వారా చెల్లింపు ప్రక్రియ రద్దు చేయాలని ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో వ్యకాస మండల నాయకులు జాటోతు శ్రీను, బి రాములు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

ఫంక్షన్‌హాల్ నిర్మించాలి



శిలా ఫలకానికే పరిమితమైన ఫంక్షన్ హాల్

గుండాల: గుండాల మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించి పుష్కర కాలం కావొస్తుంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో శంకుస్థాపనకే పరిమితమై శిలాఫలకం ఉత్సవ విగ్రహంలా ఉంది. 2007లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ స్థలం కేటాయించి ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ స్థలం, నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడంతో పనులు చేపట్టలేదు. శంకుస్థాపన చేసి ఆరేళ్లు గడిచినా నేటి పాలకులు దాని ఊసే ఎత్తడం లేదు. ఫంక్షన్‌హాల్ నిర్మించి పేదలను ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

'ఎంఆర్' టీకా చిన్నారులకు రక్ష

పెద్దవంగర: మీజిల్స్, రుబెల్లా టీకా చిన్నారులకు రక్ష అని పెద్దవంగర సర్పంచ్ శ్రీరాంజ్యోతిర్మయి సుధీర్ అన్నారు. సోమవారం మండలంలోని ఉన్నత పాఠశాలలో ఎంఆర్ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్, టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు వి. రామచంద్రయ్య శర్మలు ప్రారంభించారు. దాంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హెచ్‌ఎం రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ జలగం బక్కమ్మ, ఉప సర్పంచ్ రాములు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం చేసుకోవాలి

పాలకుర్తి టౌన్: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను తమ సమీప చెరువుల్లో ప్రశాంతంగా నిమజ్జనం చేసుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ దుర్గయ్య కోరారు. సోమవారం పాలకుర్తిలో ఏసీపీ దుర్గయ్య, ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు చెరువు పరిసరాలను పరిశీలించారు.

'ఉద్యమాలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతాయి'

పాలకుర్తి టౌన్: సామాజిక ఉద్యమాలే ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు బుద్ధి చెబుతాయని టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రభంజన్ యాదవ్ అన్నారు. సోమవారం చిట్యాల సోమన్న అధ్యక్షతన జరిగిన టీమాస్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభంజన్ యాదవ మాట్లాడుతూ సమాజంలో 93 శాతం ఉన్న దళితులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతులకు అందని అభివృద్ధి ఫలాలు ఎందుకన్నారు. కార్యక్రమంలో రవి, వెంకట్రాజం, రాంచంద్రం, సాయిలు. సాంబయ్య, కిషన్, చిట్యాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

వినాయక నిమజ్జనానికి సౌకర్యాలు కల్పించాలి



పాలకుర్తి: మండలంలోని ఎల్లరాయని తొర్రూరు గ్రామంలోని చెరువుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలి.

– జి. నాగరాజు, ఎల్లరాయని తొర్రూరు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



పెద్దవంగర: ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు శరాఘాతంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తే ఉద్యోగులకు సౌకర్యంగా ఉంటుంది.

– చింతల సురేష్, చిట్యాల



సాక్షి
జనగామ
మంగళవారం । ఆగస్టు । 29 । 2017

అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి

తొర్రూరు: విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఉద్యమించవలసిన అవసరం ఉందని న్యూడెమోక్రసీ, సీపీఎం పార్టీల నాయకులు కొత్తపెల్లి రవి, మేకల కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం డివిజన్ కేంద్రంలో విద్యుత్ అమరవీరుల స్మారక సభలను వేర్వేరుగా ఆయా పార్టీ కార్యాలయాల్లో జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి సమైక్య రాష్ట్ర పాలనలోని టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, ప్రజలు చేసిన పోరాటంలో పోలీసుల కాల్పులకు ముగ్గురు రైతులు తూటాలకు బలై అమరవీరుల ఆశయాలు సాధించాలంటే నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పట్ల కుడా మరోసారి పోరాటాలు చేయవలసి ఉందన్నారు. కార్యక్రమంలో ఎండీ యాకుబ్, డొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, పాడ్య బీకు, ముంజంపెల్లి వీరన్న, వెంకటయ్య, ఉప్పలయ్య, శ్రీను, సోమయ్య, మోహన్, మల్లేష్, రవి, ముత్తయ్య, సతీష్, శ్రీహరి పాల్గొన్నారు.

భూసమస్యలు లేకుండా ప్రభుత్వం కృషి

దేవరుప్పుల: ఎన్నడూ లేనివిధంగా భూసమస్యలు లేకుండా భూసర్వే సభల ద్వారా ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఎంపీపీ మానుపాటి సోమనర్సమ్మ అన్నారు. సోమవారం మండలంలోని కోలుకొండలో పహణీల శుద్ధీకరణ గ్రామ సభను ఆమె ప్రారంభించారు. గ్రామాల్లో తలపెడుతున్న భూసర్వే సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు బైరు వీరాస్వామి, సర్పంచ్ రేషపురం కొమురమ్మ, ఉపసర్పంచ్ కన్న రామ్మూర్తి, ఏఆర్ఐ భద్రయ్య, వీఆర్వో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాన్‌సింగ్, వై. పరుశరాములు, వీఆర్ఏలు మల్లేష్, రాణి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ బిల్లులు చెల్లించాలని వినతి

గుండాల: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు గత ఐదు నెలలుగా వేతనాలు బకాయి పడ్డాయని, అధికారులు స్పందించి వెంటనే చెల్లించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ కరుణాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీ డబ్బులతో పాటు నర్సరీల్లో పని చేసిన కూలీలకు మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇప్పటి వరకు బిల్లులు అందడం లేదని ఆయన అన్నారు. అధికారులు వెంటనే స్పందించి బకాయి పడ్డ వేతనాలను తక్షణమే ఇప్పించాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నర్సయ్య గౌడ్, అశోక్, పోశయ్య, రేణుక, రమేష్‌రెడ్డి తదితరులున్నారు.

ఇంటర్వ్యూ

భూసార పరీక్షలు నిర్వహిస్తాం

బి. వెంకన్న, తొర్రూరు ఏఓ



తొర్రూరు రూరల్: మండలంలోని పలు క్లస్టర్లలో భూసార పరీక్షలు నిర్వహిస్తామని మండల వ్యవసాయాధికారి బానోతు వెంకన్న తెలిపారు.

ప్రశ్న: భూసార పరీక్షలు నిర్వహించడం వల్ల ప్రయోజనమేమిటి?

జవాబు: భూసార పరీక్షల నిర్వహణతో ఏ భూమి ఏ పంటకు అనువుగా ఉంటుందో తెలుసుకోవచ్చు.

ప్రశ్న: ఎన్ని గ్రామాల్లో భూసార పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు?

జవాబు: మండలంలోని 5 క్లస్టర్లలో భూసార పరీక్షలు నిర్వహిస్తాం. గ్రామ పంచాయతీలలో భూసార పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసే ఆలోచన ఉంది.

ట్యాంకును ప్రారంభించరూ..!



గుండాల: గుండాల గ్రామ పంచాయతీ మధిర పాచిల్లలో తాగు నీటి సమస్య తీర్చడానికి ఆరు సంవత్సరాల క్రితం ఓహెచ్ఎస్ఆర్ మంచి నీటి ట్యాంకును నిర్మించారు. నేటికి ప్రారంభం కాకపోవడంతో నిరుపయోగంగా ఉంది. డైరెక్టు పంపింగ్ వల్ల కరెంటు ఉంటేనే గ్రామస్తులకు మంచి నీరు. కరెంటు లేదంటే నీరు రాదు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకు ప్రారంభించి గ్రామస్తుల సమస్యలు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

పథకాల అమలుతోనే సమగ్రాభివృద్ధి

- ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

పాలకుర్తి: ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో గ్రామాలన్నీ సమగ్రాభివృద్ధి సాధిస్తాయని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల అమలుతో గ్రామాల్లో తాగు నీరు. సాగు నీటి సమస్య తీరిపోతున్నదని అన్నారు. గ్రామాల్లో భూ సర్వే ద్వార రైతులందరికి పట్టాదారు పాస్ బుక్‌లు జారీ అవుతాయని భూ సమస్యలు ఉండవని అన్నారు. రైతు కమిటీలదే కీలక పాత్ర కానుందని అన్నారు. రైతు సంఘం కమిటీలకు రాబోయే కాలంలో వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువులు అందజేసే బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని అన్నారు. నెల్లుట్ల నుంచి నాంచారి మదూరు గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతో రవాణా సదుపాయాలు మెరుగవుతాయని అన్నారు. అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణాలు, గ్రామాలు, మండల కేంద్రాలను కలుపుతూ తార్ రోడ్ల నిర్మాణాలు సుమారు 100 కోట్ల వ్యయంతో చేయబోతున్నామని అన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన బెల్లి నర్సయ్య, లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన గిలకత్తుల సోమయ్యలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య దల్జీత్‌కౌర్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల నాగిరెడ్డి, మాజీ అధ్యక్షుడు ముస్కు రాంబాబు, వైస్ ఎంపీపీ గూడ దామోదర్, ఎర్రబెల్లి రాఘవరావు, పసునూరి నవీన్, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, ఎం.డి అబ్బాస్ అలీ,రేపాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరికలు

మండలంలోని ముత్తారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాల కప్పి ఆహ్వానించారు. బొమ్మగాని యాకమ్మ, కనకలక్ష్మి, కునుసోతు పాండునాయక్, పిచ్చయ్య, శంకర్, రాములు ఎల్లయ్య చేరారు. ఈ సందర్భంగా భారత శ్రీరాములు, నలమాస రమేశ్, బండి అయోధ్య, బొమ్మగాని రాజు, సోమ్లు నాయక్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవకులను మరువరు

విధి నిర్వహణలో అంకిత భావంతో సేవలందించిన ఉద్యోగులను ప్రజలు మరువరని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం ముత్తారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోకూరి రాజయ్య పదవీ విరమణ సభ ఇన్‌చార్జి హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దయాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందించడమే కేసీఆర్ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు పట్ల ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన దొకూరి రాజయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖాధికారి పోతుగంటి నర్సయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తిరునగరి శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అశోక్, శ్రీనివాస్, వీరమల్ల బాబయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్: వినాయక నవరాత్రి ఉత్సవాలతో భక్తి భావంతో పాటు ప్రజల మధ్యన వైషమ్యాలు తొలగి ఐక్యతను పెంచుతాయని ఎమ్మెల్యే దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తా వద్ద విఘ్నేశ్వర పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుంకుమార్చన, అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య దల్జీత్ కౌర్, వైస్ ఎంపీపీ గూడ దామోదర్, నాగిరెడ్డి, దీపక్, రాంబాబు, చెన్నూరు వెంకటేశ్వర్లు, సింగా వెంకటరాజు, అశోక్, రమేశ్, శ్యాం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేసే వరకూ పోరాటం

పెద్దవంగర: ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన సీపీఎస్ విధానం రద్దు చేసేవరకు ఉపాధ్యాయ సంఘాలు పోరాడాలని యూఎస్‌పీసీ జిల్లా బాధ్యులు సోమారపు ఐలయ్య, రామచంద్రులు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సెప్టెంబర్1న జరిగే ఉపాధ్యాయుల ధర్నా సంబంధిత పోస్టర్‌ను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, సురేష్, శేఖర్, ఆంజనేయులు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వెండితెర



తొర్రూరు సినిమాలు

వెంకటేశ్వర: ఫిదా – 8978044593

రామకృష్ణ: నేనేరాజు నేనేమంత్రి – 9440480076

అశ్విని: జయ జానకీ నాయక– 9848005216

పాలకుర్తి:తిరుమల పిక్చర్ ప్యాలెస్– నేనేరాజు నేనేమంత్రి – 9676062114

ఆది దేవుడికి 'జంగా' మొక్కులు

దేవరుప్పుల: మండలంలోని రామరాజుపల్లిలో గణపతి నవరాత్రోత్సవాల్లో డీసీసీబీ చైర్మన్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంప్రదాయాల్లో అన్ని దేవుళ్లకు జరిగే అభిషేకాల్లో తొలిపూజలు అందుకునే ఆదిదేవుడుగా పేరొందిన గణపతి విశిష్టత ఆధ్యాత్మికతతో కూడిన చారిత్రాత్మక నేపథ్యం అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు నల్ల అండాళు శ్రీరాములు, సర్పంచ్ కళ్లెం మల్లయ్య, ఎంపీటీసీ సభ్యురాలు కాడబోయిన రేణుక ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పలయ్య, మండల నాయకులు ఉప్పునూతుల కొండయ్య,శ్యామల రామనర్సయ్య, పురుషోత్తం, కృష్ణ, దాసగాని నర్సయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ ప్రయోజన పథకం కోసం మార్గదర్శకాలు విడుదల

దేవరుప్పుల: దారిద్ర్యరేఖ దిగువనున్న కుటుంబాల్లో ఇంటి యజమాని అకాల మరణం పొందితే జాతీయ కుటుంబ ప్రయోజన పథకం లబ్ధికోసం అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరణకు మార్గదర్శకాలు వచ్చాయని ఎంపీడీఓ వడ్డెపల్లి ఉమామహేశ్వర్ తెలిపారు. కుటుంబ యజమాని ఆడ, మగ తేడా లేకుండా 18 ఎళ్ల నుంచి 60 ఎళ్లలోపు ఉండి అకాల మరణం పొందితే జనశ్రీ, ఆమ్ ఆద్మీ భీమా యోజన పథకం లబ్ధిపొందని వారికి డీఆర్‌డీఏ శాఖ ద్వారా ఎన్ఎఫ్‌బీఎస్ కింద రూ.20 వేల సాయం పొందుతారన్నారు. ఇంటి యజమాని తెల్లరేషన్‌కార్డు, మరణ ధృవీకరణ, దరఖాస్తు దారుడి ఆదాయ ధృవీకరణ, ఆధార్ కార్డు, మరణించిన వ్యక్తి ఓటరు, జనన ధృవీకరణ పత్రంతో ఆర్డీఓకు దరఖాస్తు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు వెల్లడించారు.

'కాంగ్రెస్‌లో చేరికలు అవాస్తవం'

పెద్దవంగర: టీఆర్ఎస్ నుండిచి కాంగ్రెస్‌లోకి చేరికలు అవాస్తవమని వడ్డెకొత్తపల్లి సర్పంచ్ జాటోతు వెంకన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు జంగా రాఘవరెడ్డి సమక్షంలో చేరిన వారంతా ఆ పార్టీ కార్యకర్తలేనని, దానిలో పోచారం గ్రామ టీఆర్ఎస్ కార్యకర్తలెవరు లేరని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దంతలపల్లి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన మల్లయ్య, నాయకులు కె. కుమారస్వామి, కె. వీరన్న, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

హలో సాక్షి..
స్టేషన్ ఘన్‌పూర్ : 9705346402,
స్టేషన్ ఘన్‌పూర్ టౌన్ : 9866595759
లింగాల ఘణపురం: 9705346398,
రఘునాథపల్లి : 9705346401
జఫర్‌గఢ్ : 9705346434,
ధర్మసాగర్ : 9059963575



పల్లెల్లోనూ బ్యాంకు సేవలు..

- ఖాతాదారులకు తప్పిన ఇబ్బందులు
- మండలంలోని ఆరు గ్రామాల్లో బ్యాంకు మిత్ర కేంద్రాలు

చిల్పూరు: బ్యాంకులకు వెళ్లి రోజంతా నిలబడి సేవలు అందుకునే ఖాతాదారులకు మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు గ్రామాల్లోనే ఆ బ్యాంకు ఖాతాదారులకు బ్యాంకు మిత్ర కేంద్రము ద్వారా సేవలు అందిస్తోంది. బ్యాంకు నుంచి నగదు తీసుకోవాలన్నా, డిపాజిట్ చేయాలన్నా బ్యాంకుకు వెళ్లి క్యూలో నిలబడి పనులు ముగించుకుని వచ్చేవారు. దీంతో ఓరోజు సమయం వృథా అయ్యేది. ఇక ఆ సమయం వృథాకాకుండా బ్యాంకు ఆధ్వర్యంలో వినియోగదారులకోసం బ్యాంకు మిత్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు. నగదు అవసరం ఉంటే ఆ కేంద్రానికి వెళ్లి ఒక్క నిమిషంలో తీసుకుని పోవచ్చు.

ఆధార్‌తోనే..

బ్యాంకు మిత్ర కేంద్రానికి ఆధార్ కార్డును తప్పని సరిగా తీసుకెళ్లాలి. పీఓసీ మిషన్‌లో ఆధార్ కార్డు ఉంచాక బొటన వేలుతో దానిపై వత్తితే సరిపోతుంది. అలా రోజుకు రూ. 5వేలు నగదు తీసుకుని వెళ్లవచ్చు.

ఆరు గ్రామాల్లో..

మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు పరిధిలో 11 గ్రామ పంచాయతీలున్నాయి. అందులో చిల్పూరు, లింగంపల్లి, శ్రీపతిపల్లి, కొండాపూర్, వెంకటాద్రిపేట, రాజవరం గ్రామాల్లో బ్యాంకు మిత్ర కేంద్రాలు ఉన్నాయి.



వెంకటాద్రిపేటలో బ్యాంకు మిత్ర కేంద్రం

ఎంతో అనువుగా ఉంది



గ్రామంలోనే బ్యాంకు మిత్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఎంతో అనువుగా ఉంది. గతంలో బ్యాంకుకు వెళ్లాలంటే పని వదులుకోవలసి వచ్చేది. ఇప్పుడు ఆ బాధ లేదు. ఇచ్చే నగదును ఇంకా పెంచాలి.

- మంతెన రమేష్, కిరాణాదుకాణం

సమయమంటూ లేదు



గ్రామంలో ఏర్పాటు చేసిన బ్యాంకు మిత్ర కేంద్రానికి సమయ మంటూ ఏమీలేదు. బ్యాంకు ఖాతాదారులు రాత్రి అయినా వచ్చి నగదు తీసుకునే అవకాశం ఉంది.

- గుర్రపు వెంకటేశ్వర్లు, బ్యాంకు మిత్ర బీసీ

సద్వినియోగం చేసుకోవాలి



గ్రామాల్లో ఏర్పాటు చేసిన బ్యాంకు మిత్ర కేంద్రాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి. ఎక్కువ నగదు అవసరం ఉంటేనే బ్యాంకుకు రావాలి. అక్కడే అన్ని రకాల సేవలు పొందవచ్చు. నూతన ఖాతాలు తీసుకోవచ్చు.

- శ్రీధర్, బ్యాంకు మేనేజర్

ప్రమాదకరంగా వాటర్ ట్యాంకు



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని శివునిపల్లి ఎస్సీ కాలనీలోని వాటర్‌ట్యాంకు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉంది. ట్యాంకు పక్కనే మరొక వాటర్ ట్యాంకును నిర్మించిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు శిథిలావస్థలో ఉన్న ట్యాంకును కూల్చివేయించలేదు. పాత ట్యాంకు పిల్లర్లు బీటలు వారి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న ట్యాంకును కూల్చివేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 97053 46402

లోకల్ వాయిస్

వీధి లైట్లను ఆర్పాలి



స్టేషన్‌ఘన్‌పూర్: ఉదయం వేళల్లోనూ వీధి లైట్లు వెలగడంతో బల్బులు కాలిపోయి ఆ భారం గ్రామ పంచాయతీలపై పడుతున్నది. దాన్ని పూడ్చుకోడాని ప్రజలపై పన్నుల భారం వేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య లేకుండా చేయాలి.

- గన్ను కళావతి, స్టేషన్‌ఘన్‌పూర్

స్వచ్ఛ భారత్ మాటే మరిచారు



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామగ్రామాన స్వచ్ఛభారత్ చేపట్టారు. దీంతో ఇక పారిశుధ్య సమస్య ఉండదని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. నెల రోజుల తర్వాత ఆమాటే మరిచారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన చెత్తాచెదారం ఉంటోంది. అధికారులు స్పందించాలి.

- గడ్డం కృష్ణమూర్తి, స్టేషన్‌ఘన్‌పూర్

పశువైద్యశాలల్లో మందులు అందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: మూగ జీవాలకు వచ్చే జబ్బులను నయం చేసేందుకు ప్రభుత్వ పశువైద్యశాలల్లో సరిపడా మందులు లేకపోవడంతో గొర్రెలు, మేకల పెంపకందారులు, రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీఐటీయూ జిల్లా కోశాధికారి వేముల నర్సింగం ఆరోపించారు. డివిజన్ కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు, ప్రజల సంక్షేమమే ధ్యేయమని చెపుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. మూగ జీవాలైన ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు రోగాల బారిన పడితే ప్రభుత్వ పశు వైద్యశాలల్లో అందుబాటులో మందులు లేక ప్రజలు ప్రైవేట్ మెడికల్ షాపులను ఆశ్రయిస్తున్నారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి ప్రభుత్వ పశువైద్యశాలలకు సరిపడా మందులు రావాల్సి ఉండగా ఆరు నెలలు గడుస్తున్నా మందులు లేవన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పశువైద్యశాలలకు సరిపడా మందులు పంపిణీ చేయాలని, లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు అశోక్, కుమార్, రవి, బాబు, రమేష్, గట్టయ్య, లక్ష్మన్, రాజు, శ్రీనివాస్, శ్రీధర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి రైతు సమన్వయ సమితి కమిటీల ఏర్పాటు

స్టేషన్‌ఘన్‌పూర్: రైతు సంక్షేమమే లక్ష్యంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గ్రామ రైతు సమన్వయ సమితి కమిటీల్లో భాగంగా మండలంలో సెప్టెంబర్ 1 నుంచి 4వరకు కమిటీలు వేయనున్నట్లు టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోగుల సారంగపాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు టీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతు సమన్వయ సమితి కమిటీలు వేస్తామన్నారు. సెప్టెంబర్ 1న మండలంలోని తాటికొండ, కొత్తపల్లి, మీదికొండ, రాఘవాపూర్, ఛాగల్లు గ్రామాల్లో, 2న సముద్రాల, ఇప్పగూడెం, కోమటిగూడెం, విశ్వనాథపూర్, తానేదార్‌పల్లి, 3న పాంనూర్, నమిలిగొండ, శివునిపల్లి, 4న స్టేషన్‌ఘన్‌పూర్‌లో కమిటీలను వేయనున్నట్లు తెలిపారు.

చిల్పూరు: రైతు సంక్షేమమే లక్ష్యంగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న గ్రామ రైతు సమన్వయ సమితి కమిటీల్లో భాగంగా మండలంలో ఆగస్టు 30 నుంచి సెప్టెంబరు 1వ తేదీవరకు కమిటీలు వేయనున్నట్లు టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి రంజిత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30న నష్కల్, చిన్నపెండ్యాల, రాజవరం, వెంకటాద్రిపేట 31న మల్కాపూర్, లింగంపల్లి, శ్రీపతిపల్లి,కొండాపూర్ 01న ఫత్తేపూర్, క్రిష్ణాజీగూడెం, పల్లగుట్ట, చిల్పూరు గ్రామాల్లో కమిటీలను వేయనున్నట్లు తెలిపారు.

రేపు స్కూల్‌గేమ్స్ క్రీడాకారుల ఎంపిక

లింగాలఘణపురం: మండల స్థాయి స్కూల్‌గేమ్స్‌లో కబడ్డీ, ఖో..ఖో, వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక రేపు చీటూరు ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతుందని ఎంఈఓ చంద్రారెడ్డి, స్కూల్‌గేమ్స్ కార్యదర్శి హన్మంతారావు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 14, 17 ఏళ్ల లోపు బాలబాలికలు ఈ క్రీడలకు అర్హులని, ఒక్కొక్క పాఠశాల నుంచి ప్రతి ఆటలో ముగ్గురు విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని వివరించారు.

న్యూస్ బాక్స్

జనాభాను విస్మరించిన అధికారులు

లింగాలఘణపురం: ఎస్సీ కార్పొరేషన్‌లో స్వయం ఉపాధి పథకాల కేటాయింపుల్లో అధికారులు ఎస్సీల జనాభాను విస్మరించి దత్తత గ్రామాల బ్యాంకులకు అన్నింటికి ఒకే విధమైన యూనిట్లను మంజూరు చేశారు. దీంతో ఎస్సీల జనాభా ప్రాతిపదిక యూనిట్లు రాకపోవడంతో మండల స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని 17 గ్రామాల పరిధిలో ఐదు బ్యాంకులు ఉన్నాయి. ఏపీజీవీబీ లింగాలఘణపురం పరిధిలో లింగాలఘణపురం, బండ్లగూడెం, గుమ్మడవెల్లి, జీడికల్, సిరిపురం, కెనరా బ్యాంక్ నవాబుపేట పరిధిలో నవాబుపేట, కుందారం, పటేల్‌గూడెం, వడిచర్ల, వనపర్తి, కొత్తపల్లి, నేలపోగుల, నాగారం, కెనారా బ్యాంక్ నెల్లుట్లకు నెల్లుట్ల. ఎస్‌బీఐ జనగామ (ఏడీబీ)కు చీటూరు, ఎస్‌బీఐ (ఎంసీజే) జనగామకు కళ్లెం, మాణిక్యాపురం గ్రామాలు ఉన్నాయి. మండలంలో 83 యూనిట్లు మంజూరీ కాగా అందులో 2217 ఎస్సీలతో ఐదు గ్రామాలు ఉన్న ఏపీజీవీబీకి 17 యూనిట్లు, 4095 మందితో 8 గ్రామాలు ఉన్న కెనరా బ్యాంక్ నవాబుపేటకు 17 యూనిట్లు, 1344 మందితో ఒకే గ్రామం ఉన్న నెల్లుట్ల కెనరా బ్యాంక్‌కు 17 యూనిట్లు, 672 మందితో ఒకే గ్రామం ఉన్న ఎస్‌బీఐ జనగామ (ఏడీబీ)కు 16, 892 మందితో రెండు గ్రామాలు ఉన్న ఎస్‌బీఐ జనగామ (ఎంసీజే)కు 16 యూనిట్లు కేటాయించారు. దీంతో మండల స్థాయిలో అధికారులు లబ్ధిదారుల ఎంపిక విషయంలో గందరగోళానికి గురై జనాభా వారిగా కేటాయింపులు చేయాలని, బ్యాంకుల వారిగా యూనిట్ల మంజూరీతో ఇబ్బందులు ఎదురవుతాయని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఈ విషయంపై ఎంపీడీఓ రవిని ప్రశ్నించగా యూనిట్ల కేటాయింపులు లీడ్‌బ్యాంక్ మేనేజర్ పరిధిలో జరిగాయని, వాటిని సవరించి జనాభా ప్రాతిపదికన యూనిట్లను తిరిగి కేటాయింపులు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి తెలియజేశామని, ఒకటి రెండు రోజుల్లో సవరణ చేసి పంపుతారని, వెంటనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామని చెప్పారు.

మరిన్ని జోన్ వార్తలు 12లో

మన స్టేషన్ ఘన్‌పూర్
12
సాక్షి జనగామ
మంగళవారం । ఆగస్టు । 29 । 2017



వెండితెర



స్టేషన్ ఘన్‌పూర్
మహాలక్ష్మీ-
అర్జున్ రెడ్డి
లక్ష్మీ-
నేనే రాజు నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

రఘునాథపల్లి: భారత్ గ్యాస్ 28న బుక్ చేసుకున్న వినియోగదారులకు జూలై 31న గ్రామీణ ప్రాంతాల వారికి 01వ తేదీన అందజేస్తారు. ఫోన్ : 08716 230884

జఫర్‌గఢ్: హెచ్‌పీ గ్యాస్ 28న బుక్ చేసుకున్న జూలై 31న గ్రామీణ ప్రాంతాల వారికి 02న అందజేస్తారు. ఫోన్ : 08711 230337

బురదమయంగా రోడ్డు

చిల్పూరు: రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని ఎస్సీ కాలనీలో మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. దీంతో బురదమయంగా మారాయి. దీనికి తోడు రోడ్ల మరమ్మతుల కోసం కంకర, ఇసుక పోసి నాలుగు నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. దీంతో ఎటు వెళ్లాలన్నా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.



శివాజీనగర్‌ను జీపీగా ఏర్పాటు చేయాలి

రఘునాథపల్లి : మండలంలోని కంచనపల్లి శివారులోని శివాజీనగర్‌ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరికి స్థానికులు సోమవారం వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లో కడియంను కలిసి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న శివాజీనగర్‌ను ప్రత్యేక పంచాయతీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మేజర్ గ్రామమైనా కంచనపల్లి పంచాయతీ నుంచి నిధులు అందక శివాజీనగర్ అనేక సమస్యలతో కునారిల్లుతుందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన 1000 జనాభా, 610 ఓటర్లు ఉన్నారని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేస్తే తమ బతుకులు బాగుపడతాయన్నారు. కడియంను కలిసిన వారిలో బ్రహ్మచారి, యాదగిరి, కుమార్, చంద్రశేఖర్, మల్లేశం, సోమయ్య, పర్వతాలు, నాగేష్, యాదగిరి, నర్సింగరావు, విజయ, కౌసల్య, కనకయ్య, రాజు, కొమురయ్య ఉన్నారు.

12 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

రఘునాథపల్లి: అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తున్న 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గ్రామస్తులు పట్టుకున్న సంఘటన మండలంలోని మేకలగట్టులో సోమవారం చోటు చేసుకుంది. టాటా ఏసీ వాహనంలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు గ్రామంలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి తరలించే క్రమంలో స్థానికులు పట్టుకొని వెంటనే వీఆర్వో కొమురయ్యకు సమాచారం అందజేశారు. ఈ బియ్యాన్ని గ్రామ రేషన్ డీలర్లు ముక్క ఎల్లస్వామి, ఇస్తావత్ మంగమ్మ షాపుల నుంచి కొనుగోలు చేసి తరలిస్తుండటంతో పట్టుకున్నామని స్థానికులు ఆరోపించారు. కాగా పట్టుకున్న బియ్యాన్ని సర్పంచ్ భర్త గ్రామ పంచాయతీలో అన్‌లోడ్ చేయించి వాహనాన్ని వదిలి పెట్టడం పట్ల అనుమానం వ్యక్తం చేశారు. ఇతర గ్రామాల నుంచి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసుకొని వెళ్తున్నారని తమ వద్ద కొనుగోలు చేసినట్లు తమపై బురద చల్లడం సరికాదని స్థానిక డీలర్లు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న సివిల్ సప్లయ్ అధికారులు హరిప్రసాద్, సమ్మక్కులు గ్రామానికి చేరుకొని గ్రామస్తులు పట్టుకున్న 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని స్థానిక డీలర్‌కు అప్పజెప్పారు.

నేటి నుంచి గ్రామాల్లో రైతు సమన్వయ కమిటీలు

జఫర్‌గఢ్: టీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండలంలో నేటి నుంచి రెవెన్యూ గ్రామాలలో రైతు సమన్వయ కమిటీల సమావేశాలను నిర్వహించనున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొడారి కనకయ్య తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు గ్రామాలలో రైతు సమన్వయ కమిటీల సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశాల ద్వారా సెప్టెంబర్ 2 నుంచి నిర్వహించబోయే రైతు సమన్వయ కమిటీల విధి విధానాలపై పార్టీ కార్యకర్తలతో పాటు రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సమావేశాలను సెప్టెంబర్ 1 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో నిర్వహించే ఈ సమావేశాలకు పార్టీ కార్యకర్తలతో పాటు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'వారధికట్ట' పనులకు భూమిపూజ

హాజరైన ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రంలోని ప్రజలు బతుకమ్మ, దసరా ఉత్సవాలను నిర్వహించే ప్రదేశమైన ఘన్‌పూర్ రిజర్వాయర్ వద్ద ప్రజల సౌకర్యం కోసం నిర్మించనున్న వారధి కట్ట పనులకు సోమవారం భూమిపూజ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పనులను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఘన్‌పూర్ ప్రజలు ప్రతిఏటా రిజర్వాయర్ సమీపాన ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద బతుకమ్మ, దసరా ఉత్సవాలను జరుపుకుంటారన్నారు. పాత పెద్దచెరువు కట్ట వద్ద నుంచి కొత్త రిజర్వాయర్ కట్ట వద్దకు వెళ్లేందుకు వారధిగా రూ.5 లక్షలు గ్రామ పంచాయతీ నిధులతో కట్ట నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం కట్ట నిర్మాణంతో పాటు బతుకమ్మ ఆడే స్థలాన్ని మరింతగా వెడల్పు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, ఉపసర్పంచ్ ఎస్.అనీత, ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ జైహింద్‌రాజ్, గోనెల ఉపేందర్, ఎస్.దయాకర్, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోగుల సారంగపాణి, నాయకులు సీహెచ్.నరేందర్‌రెడ్డి, మారపాక రవి, గట్టు రమేష్, తాటికొండ సురేష్, గుర్రం యాదగిరి, బంగ్లా శ్రీనివాస్, మునిగెల రాజు, కుంభం కుమారస్వామి, పెసరు సారయ్య, గట్టు మనోహర్, వార్డు సభ్యులు గట్టు వెంకటస్వామి, గోనెల వెంకన్న, నీల శ్రీధర్, బొల్లు లక్ష్మీ, కొలిపాక రవి, పి.కుమారస్వామి, ఎస్.నాగయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

విద్యుత్ అమరుల త్యాగాలు వృథా కావు

జఫర్‌గఢ్: టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగాలు వృథా కావని సీపీఎం, సీపీఐ జిల్లా నాయకులు రాపర్తి రాజు, బొమ్మినేని వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో విద్యుత్ అమరవీరుల 17వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆనాడు పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని ప్రపంచ బ్యాంక్ సంస్కరణలకు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో మహోన్నతమైన పోరాటాన్ని సాగించడం జరిగిందన్నారు. ఈ పోరాటంలో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అమరులయ్యారన్నారు.



మాట్లాడుతున్న రాపర్తి రాజు

విద్యుత్ పోరాట ఫలితంగానే నేటికి విద్యుత్ చార్జీలు పెంచకపోవడంతో పాటు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు రాపర్తి సోమయ్య, ఎండి జాఫర్, నాయకులు కాట సుధాకర్, కూరపాటి విజయకుమార్, ఎండి యాకుబ్‌పాషా, రడపాక సత్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ నాయకుడికి ఘన నివాళి

జఫర్‌గఢ్: జేఏసీ ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన మండల కేంద్రంలో ఇటీవల జేఏసీ నాయకుడు మాడరాజు రాజు చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి జేఏసీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు.

దివ్యాంగులు రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలి

రఘునాథపల్లి: రాజకీయ రిజర్వేషన్ల కోసం వికలాంగులు ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవంలో సంఘం మండల అధ్యక్షుడు గడ్డం సందీప్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మల్లేష్‌మాదిగ మాట్లాడుతూ సమాజంలో నిరాధరణకు గురవుతున్న వికలాంగుల హక్కుల సాధనకై 2006 ఆగష్టు 28న మంద కృష్ణమాదిగ నేతృత్వంలో విహెచ్‌పీఎస్ ఆవిర్భవించిందన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికి రిజర్వేషన్లే ఏకైక మార్గమన్నారు. సమావేశంలో నాయకులు తాళ్లపెల్లి కుమార్, సింగిరెడ్డి స్వరూప, గంగిడి మమత, ఎడ్ల బాలక్క, ద్యావర భిక్షపతి, ఎండీ రఫీక్, సాయిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, అబ్బయ్య, గడ్డం రాంనర్సయ్య, మేడే స్వామి పాల్గొన్నారు.

చిల్పూరు: మండల కేంద్రంలో సోమవారం వీహెచ్‌పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ సమక్షంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నలిమెల నాగరాజు అధ్యక్షతన వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు తాటికాయల చిరంజీవి జెండాను ఆవిష్కరించారు. సమావేశంలో గోవిందు ప్రవీన్, ప్రణయ్‌కుమార్, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గనగోని రమేశ్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్: వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నాయకులు, కార్యకర్తలు వికలాంగుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కలకోట భిక్షపతి మాట్లాడుతూ వికలాంగుల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి తాటికాయల హరికృష్ణ, అనిల్, యాకమ్మ, అశోక్, ప్రశాంత్ సమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘణపురం: మండల కేంద్రంలో సోమవారం విహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీఎస్ మండల కన్వీనర్ గడ్డం ఆంజనేయులు కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితంగానే వికలాంగులకు రూ.1500 పెన్షన్ వస్తుందని చెప్పారు. ప్రభుత్వాలు వికలాంగులను ఓటు బ్యాంక్‌గా చూస్తున్నాయని, 7 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు బాలయ్య, సోమరాజు, రాజు, లక్ష్మణ్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ఉపేందర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సందెన రవీందర్, నాయకులు శ్రీహరి, ముత్తయ్య, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ప్రశాంత్, మహేందర్, రాజు, అనిల్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ పాటించాలి

జయంతి, సీడీపీఓ, స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూరు: అర్హులైన చిన్నారులు, గర్భిణులు, బాలింతల్లో రక్త హీనతను నిర్మూలించేలా ప్రభుత్వం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వారికి అన్ని విధాల పోషకాహారాన్ని అందించడంతో పాటు ఆరోగ్య నియమాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తోందని ఐసీడీఎస్ సీడీపీఓ జయంతి సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ప్రశ్న: మీ పరిధిలో ఎన్ని అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి?

జవాబు: 86 గ్రామ పంచాయతీలుండగా 254 కేంద్రాలున్నాయి.

ప్రశ్న: మెనూ వివరాలు తెలుపండి?

జవాబు: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 0 నుంచి 3 ఏళ్ల లోపు చిన్నారులకు ప్రతి రోజు 100 గ్రాములు బాలామృతంతో పాటు నెలకు 16 కోడిగుడ్లు ఇస్తున్నాం. 3 నుంచి 6 ఏళ్ల లోపు చిన్నారులకు ప్రతినెల 30 గుడ్లతో పాటు ఆరోగ్య లక్ష్మి పథకం కింద భోజనం పెడుతున్నాం. గర్భిణులు, బాలింతలకు భోజనంతో పాటు నెలకు 30 గుడ్లను, పాలను అందజేస్తున్నాం.

మంగళవారం ఆగస్టు | 29 | 2017 సాక్షి

రిజర్వేషన్లు కల్పించాలి..



క్రీడాకారులకు రిజర్వేషన్లు కల్పించాలి. అన్నిరంగాల్లో ప్రాధాన్యతనివ్వాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలి. ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలి. ప్రా.కబడ్డీలో గ్రామీణ క్రీడాకారులను ఎంపిక చేయాలి. పేద క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు తీసుక వెళ్లడం చాలా ఇబ్బందిగా ఉంది.

– ఎండీ రబ్బానీ, కబడ్డీ కోచ్, చల్లగరిగె

జాతీయ స్థాయిలో ఆడాను..



సీనియర్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని రబ్బానీ ప్రోత్సాహంతో ఐదు సార్లు జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో వరంగల్ జిల్లా తరుపున ఆడాను. ఎన్నో పతకాలు సాధించాం. ఇప్పటికీ జూనియర్, సబ్ జూనియర్ క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాం. ప్రభుత్వం స్పందించి గ్రామీణ క్రీడాకారులను ఆదుకోవాలి.

– చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ క్రీడాకారుడు

పీఈటీ కోర్సు పూర్తి చేశా..



కబడ్డీ ఆటంటే ప్రాణం. ఐదో తరగతి నుంచే ప్రాక్టిస్ చేశాను. సీనియర్ క్రీడాకారుల ప్రోత్సాహంతో ఎనిమిది సార్లు రాష్ట్ర స్థాయిలో, నాలుగు సార్లు జాతీయ స్థాయిలో ఆడాను. జిల్లా పేరు నలు దిశలు చాటాం. రబ్బానీ ప్రొత్సహం మరువలేనిది. ప్రస్తుతం పీఈటీ కోర్సు పూర్తి చేశాను. డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నా.

– నేరేళ్ల అరుణ్‌కుమార్, జాతీయ క్రీడాకారుడు

కష్టపడి కానిస్టేబుల్ అయ్యాను..



కబడ్డీ ఆట కోసం రోజు రన్నింగ్ చేయడం వలన కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించాను. ఐదు సార్లు రాష్ట్ర స్థాయి, రెండు సార్లు జాతీయ స్థాయిలో ఆడడం జరిగింది. కష్టపడి ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో ముందుకు సాగాను. ప్రస్తుతం హైదరాబాద్‌లో పోలీసు శిక్షణ పొందుతున్నాను.

– పాలకుర్తి నవీన్, జాతీయ క్రీడాకారుడు

ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి..



గ్రామంలోని పీఈటీలు, సీనియర్ల సహకారం, ప్రోత్సాహంతో కబడ్డీ క్రీడలో రాణించాను. 2011లో హైదరాబాద్‌లో, 2012లో చెన్నైలో జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాను. క్రీడాకారులను గుర్తించి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటే ప్రోత్సాహంగా ఉంటుంది.

– వేల్ల శ్రీకాంత్, కబడ్డీ క్రీడాకారుడు

కబడ్డీకి కేరాఫ్‌గా ఛాగల్లు..



ఛాగల్లు గ్రామం ప్రస్తుతం కబడ్డీ క్రీడకు పెట్టింది పేరుగా మారింది. 1983లో కబడ్డీ క్రీడను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా 'సమత క్రీడా మండలి' స్థాపించాం. మండలి అధ్యక్షుడు, సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో యువతకు కబడ్డీలో శిక్షణ ఇచ్చేవాళ్లం. రోజురోజుకు కబడ్డీ ఆదరణకు పెరగడంతో పాటు ఇక్కడి నుంచి ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి వెళ్లడం సతోషంగా ఉంది.

– గాండ్ల మల్లిఖార్జున్, పీఈటీ

ఆటల పల్లెలు

రాణిస్తున్న గ్రామీణ క్రీడాకారులు

- జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు
- ప్రభుత్వ ప్రోత్సాహం కరువు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

పల్లెల్లో క్రీడాకారులకు కొదవ లేదు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు ఉన్నారు. అలాంటి పల్లె క్రీడాకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వారికి తగిన శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటే రాష్ట్రానికి, దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తెస్తామంటున్నారు. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..



చిట్యాల: కబడ్డీ ఆడుతున్న కోచ్ రబ్బానీ

చిట్యాల(భూపాలపల్లి) : మండలంలోని చల్లగరిగె గ్రామం ఆటలకు అడ్డగా మారింది. కబడ్డీకి ఆ పల్లె పుట్టినిల్లుగా పేరు గడిచింది. గత 40 ఏళ్ల నుంచి కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. చల్లగరిగె క్రీడాకీర్తిని నలుదిశలు చాటుతున్నారు. గ్రామంలో 5 వేలకు పై గా జనాభా ఉంది. 500లకు పైగా క్రీడాకారులు ఉన్నారు.

ఆటలకు ఆదిగురువులు

చల్లగరిగె గ్రామంలో గత 40 ఏళ్ల క్రితం నుంచి కబడ్డీ, బ్యాడ్మింటన్ క్రీడలకు అనేక మంది ఆదిగురువులుగా మారారు. బండి ఆగయ్య, కర్రె నర్సింహారెడ్డి, బండి నగేష్, కర్రె పురేందర్‌రెడ్డి, కర్ణాకంటి దేవేందర్‌రెడ్డి, కర్రె సనోత్తంరెడ్డి, కర్రె సాంబశివరెడ్డి, రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, రబ్బానీ, రాజిరెడ్డి, చంద్రమౌళిలు ఆటకు బీజం వేశారు. వారి క్రీడాస్ఫూర్తిని పుణికిపుచ్చుకొని ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగారు. కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహ్మద్ అజీజ్ ఖాన్‌ను తమకు దేవుడని కొనియాడుతున్నారు.

కబడ్డీ అంటే రబ్బానీ..

మండలంలో కబడ్డీ అంటే రబ్బానీ అంటారు. గత ఇరువై ఏళ్ల నుంచి రబ్బానీ ఎందరో విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. జోన్, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రొత్సహించారు. ప్రతి యేటా మూడు సార్లు జిల్లా స్థాయి కబడ్డీ శిక్షణ శిబిరాలు చల్లగరిగెలోనే నిర్వహించి ఐదు జిల్లాల స్థాయి ఆహ్వానిత జట్లకు పోటీలు నిర్వహిస్తూ ప్రొత్సహిస్తున్నారు.



చిట్యాల: ప్రాక్టిస్ చేస్తున్న క్రీడాకారులు (ఫైల్)

వరంగల్ స్పోర్ట్స్ : స్వాతంత్ర్యం అనంతరం 41 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా 1988లో క్రీడలను గుర్తిస్తూ మన రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. తద్వారా క్రీడలకు ఉద్యోగ నియామకాలు.. ప్రతిభ గల క్రీడాకారులకు ప్రోత్సహకాల అందజేత ఈ చట్ట రూపంలోకి వస్తాయి. అంతకుముందే క్రీడాకోటాలో ఉద్యోగ రిజర్వేషన్ల కోసం 1977లో ఈ చట్టం కోసం ఉద్యమాలు జరిగాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో క్రీడాకోటా కోసం జీఓ నంబర్ 115 తీసుకొచ్చి అక్రమమార్గంలో గ్రూప్4 నియామకాలు జరిగాయి. ఈ నియామకాల్లో సీమాంధ్రకు చెందిన కొందరు అక్రమంగా లబ్ధిపొందారని ఛాలెంజ్ చేయడంతో 1988లో చట్టం వచ్చింది. అనేక సంవత్సరాల తర్వాత మే4, 2000 సంవత్సరంలో అప్పటి సీఎం చంద్రబాబు క్రీడాపాలసీకి జీఓ నంబర్ 84 తొలిసారిగా క్రీడాకారుల సంక్షేమార్థం క్రీడాపాలసీని తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ జీఓ ఆధారంగానే క్రీడాపాలసీ కొనసాగుతుంది. 2012లో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, 2016లో తెలంగాణ ప్రభుత్వం సైతం క్రీడాపాలసీ జీఓకు మెరుగులు దిద్దుతూ కొత్తపాలసీగా నామకరణం చేసింది. జీఓ నంబర్లు మారిన పాలసీ అమలులో మార్పు మాత్రం రావడం లేదు. క్రీడాపాలసీ జీఓ ఆధారంగా క్రీడాకారులకు నగదుతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తుంది. ఇవి కూడా ఎక్సైజ్ సుంకం నుంచి 5 శాతం, కార్పొరేషన్, గ్రామపంచాయతీ, మున్సిపాలటీల సెస్ నుంచి 3శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 0.5శాతం నిధులను కేటాయించాలని పాలసీ చెబుతుంది. అయితే క్రీడాపాలసీ ప్రకారం క్రీడాకారుల సంక్షేమం, ఉపాధి అంశమైన రిజర్వేషన్ల కల్పనలో ఈ జీఓల ఆధారంగా క్రీడాకారులకు లబ్ధిచేకూర్చడం ఆచరణ సాధ్యం కాదు. జనరల్ విభాగంలోని అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని అమలుకు నోచుకోవడం లేదు.

అమలుకు నోచుకోని క్రీడాపాలసీ

చివరికి కుల వృత్తే ఆధారం..



బాల్నె శ్రీనివాస్

హసన్‌పర్తి: ఈయన పేరు బాల్నె శ్రీనివాస్. అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామం. ఇంటర్ వరకు చదువుకున్న ఈయన కబడ్డీ క్రీడాకారుడు. 1992లో హర్యానాలో జరిగిన జాతీయస్థాయి జూనియర్ రూరల్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కెప్టెన్‌గా వ్యవహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు, సిర్పూర్ కాగజ్‌నగర్, వరంగల్, ఐలాపూర్, గోదావరిఖనిలో జరిగిన సబ్ జూనియర్ జిల్లాస్థాయి, అంతర్‌రాష్ట్ర స్థాయి పోటీల్లో అద్భుత ప్రదర్శన ప్రదర్శించాడు. జాతీయ స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు కెప్టెన్‌గా వ్యవహరించిన శ్రీనివాస్ చివరికి కుల వృత్తే దిక్కైంది. ప్రభుత్వ, ప్రైవేట్ కంపనీల్లో ఉద్యోగం లభించకపోవడంతో తాటి చెట్లు ఎక్కుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.

అప్పుడు చప్పట్లు కొట్టారు.. ఇప్పుడు చూసే వారేలేరు...



జూలూరి రవీందర్

ఈయన పేరు జూనూరి రవీందర్. అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం సిద్దాపురం గ్రామం. జాతీయ స్థాయిలో మంచి ప్రదర్శన కనబర్చాడు. ప్రస్తుతం కిరాణం షాపు నిర్వహిస్తు జీవనం గడుపుతున్నాడు. 1989లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన సబ్ జూనియర్ పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాడు. విజయవాడ, ముంబాయి, కలకత్తా, వరంగల్‌లో జరిగిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనప్పటికీ ఉద్యోగం కోసం ప్రయత్నించిన దొరకపోవడంతో ఆటో డ్రైవర్‌గా పనిచేశాడు. 2004లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రవీందర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో రవీందర్ కాలు తొలగించారు. ప్రస్తుతం చిన్న కిరాణం షాపు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం షాపు కూడా సక్రమంగా నడవకపోవడం వల్ల కుటుంబ సభ్యులు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు.

పరుగుల రాణి.. శిరీష



మంత్రి ఈటల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకుంటున్న శిరీష(ఫైల్)

కమలాపూర్ (హుజూరాబాద్): చిన్నతనం నుంచి ఆ అమ్మాయికి క్రీడలంటే అమితాసక్తి. 2010లో ఆరో తరగతి చదువుతున్నప్పటి నుంచే పరుగుల పోటీల్లో రాణిస్తోంది. ఆమె ప్రతిభను గుర్తించిన తల్లిదండ్రులు సైతం ఆమెను ప్రోత్సహించారు.దీంతో పాఠశాల స్థాయి నుంచే పరుగుల పోటీల్లో పాల్గొంటూ జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి పలు పతకాలు, పలువురి ప్రశంసలు అందుకోవడమే కాకుండా రెండు సార్లు జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొంది. వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లికి చెందిన వ్యవసాయ కుటుంబీకులైన అన్నారపు సాయిలు, శోభారాణి దంపతుల చిన్నకూతురు శిరీష. ఐదో తరగతి నుంచి కరీంనగర్ ఎల్ఎండీ కాలనీలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో చదివిన శిరీష ప్రస్తుతం వరంగల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొ మా ద్వితీయ సంవత్సరం చదువుతోంది. పాఠశాల స్థాయిలో కోచ్‌లు లాజరస్, ఎంజేపీ ప్రిన్సిపాల్ పత్యం శ్రీనివాస్, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను పరుగు పోటీల్లో రాణించానని, ఒలింపిక్స్‌లో పాల్గొనాలనేది జీవిత లక్ష్యమని, ప్రభుత్వం తనను ప్రోత్సాహిస్తే మరింతగా రాణిస్తానంటోంది శిరీష.

వాలీబాల్‌లో ఉన్నత శిఖరాలకు ఎదిగిన వెంకటనారాయణ



మెడల్స్‌తో కన్నా వెంకటనారాయణ

కేసముద్రం(మహబూబాబాద్): గ్రామీణ ప్రాంతంలో పుట్టిన ఓ సామాన్యుడు చిన్నతనం నుంచి వాలీబాల్‌పై ఉన్న ఆసక్తి ఇంతింతై వటుడింతై అన్నమాదిరిగా ఏకంగా వాలీబాల్ క్రీడల్లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి అందరికి ఆదర్శంగా నిలిచాడు కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామానికి చెందిన కన్నా వెంకటనారాయణ. గ్రామానికి చెందిన కన్నా లక్ష్మీ, మార్కయ్య దంపతుల రెండో కుమారుడైన కన్నా వెంకటనారాయణ చదువుకునే రోజుల్లో పాఠశాల మైదానంలో ఆడుతున్న వాలీబాల్ క్రీడను ఆసక్తిగా చూస్తుండేవాడు. క్రమేపి ఆటపై ఉత్సాహాన్ని కనబరచి కొమురయ్య సార్ పోత్సాహంతో మిని నేషనల్‌లో ఆడి ప్రతిభ కనబర్చాడు. అక్కడి నుంచి సీనియర్ నేషనల్, ఫెడరేషన్ టోర్నమెంట్, డిపార్ట్‌మెంట్ టోర్నమెంట్, జూనియర్ ఇండియా, సీనియర్ నేషనల్, సీనియర్ ఇండియాస్థాయిలో ఆడి ప్రతిభను కనబరుస్తూ వచ్చాడు. 22 సంవత్సరాల క్రీడాప్రస్థానంలో వివిధ రకాల మెడల్స్ సాధించి ఇనుగుర్తి గ్రామానికి పేరుప్రతిష్టలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పోర్ట్ కోటా కింద మొదట సెంట్రల్ ఎక్సైజ్‌లో ఉద్యోగం, తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియాలో, రైల్వేలో ఉద్యోగం చేసిన వెంకటనారాయణ, ప్రస్తుతం ఆర్టీసీలో స్పోర్ట్స్ ఆఫీసర్‌గా పనిచేస్తూ, తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా, సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

జూడో క్రీడకు ప్రసిద్ధి 'ధర్మారం'



12 సార్లు జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొన్న విష్ణు

గీసుకొండ(పరకాల): నగరంలోని ధర్మారం జూడో క్రీడకు ప్రసిద్ధి. ఇక్కడ శిక్షణ పొందిన వారు చాలా మంది రాష్ట్ర, జాతీ య స్థాయి పోటీల్లో పాల్గొనడమే కాకుండా అనేక పతకాలను సాధించారు. 1993 నుంచి గ్రామంలో జూ డో పోటీలను నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం జూడో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న కైలాశ్‌యాదవ్ గ్రా మంలో జూడో అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ప్రత్యేకంగా శేషగిరి, పొడాల రామయ్య అనే వారిని కోచ్‌లుగా నియమించి విద్యార్థుల్లో జూడో ప ట్ల ఆసక్తిని పెంచారు. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు ఆల్ ఇండియా యూనివర్సిటీ పోటీల్లో పాల్గొని పతకాలను సాధిం చారు. కనీసం మ్యాట్లు, ఇతర క్రీడా సామగ్రి లే కుండానే శిక్షణ పొందు తూ విద్యార్థులు రాటుదేలు తున్నారు. గ్రామానికి చెందిన దార్న కన్నయ్య 1994లో జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొన్నారు. దు పాకి సంతోష్‌కుమార్ గతంలో పాఠశాల స్థా యి నుంచే జాతీయ, యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర జూడో అసోసియేషన్ ద్వారా రాష్ట్రస్థాయి టీంలకు మేనేజర్‌గా వ్యవహించారు. అలాగే ధర్మారంకు చెందిన గాదె విష్ణు ఇప్పటి వరకు 12 జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటారు. గోదాసి వెన్నెల అనే విద్యార్థిని 2017 లో ఆగ్రాలో జరిగిన జా తీయ జూడో పోటీల్లో పాల్గొంది.

కబడ్డీలో కెవ్వుకేక ఛాగల్లు..



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో తలపడుతున్న ఛాగల్లు క్రీడాకారులు(ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంలోని ఛాగల్లు గ్రామం కబడ్డీ క్రీడకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంది. గ్రామంలో కబడ్డీ క్రేజ్ విపరీతంగా ఉండగా గ్రామం నుంచి పలువురు యువకులు జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడి గుర్తింపు పొందారు. గ్రామానికి చెందిన పొన్న చేరాలు, గాండ్ల మల్లిఖార్జున్, పట్టాభి రామారావు, గాండ్ల కొమురయ్య, చిత్తరంజన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, అమీర్‌పాషా, దయ్యాల కుమార్ తదితరులు గ్రామంలో కబడ్డీ అభివృద్ధికి కృషి చేశారు. రోజూవారి పనులు చేసుకుంటూనే ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా కబడ్డీ ఆడేవారు. 1983లో 'సమత క్రీడా మండలి'ని స్థాపించి దాని ఆధ్వర్యంలో 1984 నుంచి ప్రతీ ఏటా సంక్రాంతి పండుగకు ముందు కబడ్డీ క్రీడలు నిర్వహించేవారు. ఏ పోటీలకు వెళ్లినా ప్రథమస్థానంలో నిలువడంతో గ్రామం కబడ్డీలో కెవ్వుకేకగా పేరు తెచ్చుకుంది. దీంతో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు జాతీయ స్థాయిలో రాణించారు. గ్రామస్తుడు, కబడ్డీ క్రీడాకారుడు, జనగామ జోన్ అధ్యక్షుడు గాండ్ల మల్లిఖార్జున్ శిక్షణలో పలువురు కబడ్డీ క్రీడాకారులు తయారయ్యారు.

గ్రామస్థాయి నుంచి తెలంగాణ కోచ్‌గా..



కోసర కృష్ణప్రసాద్, తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ చీఫ్ కోచ్

గోవిందరావుపేట: మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి తన గ్రామంలో ఆడుకుంటున్న వాలీబాల్‌పై మక్కువతో నేర్చుకుని అంచెలంచెలుగా ఎదిగి నేడు తెలంగాణ రాష్ట్ర కోచ్‌గా, రాష్ట్ర సెలక్షన్ కమిటీ సభ్యుడిగా ఉన్నాడు చల్వాయికి చెందిన కోసర కృష్ణప్రసాద్. చల్వాయికి చెందిన నారాయణస్వామి, రమాదేవిల ముగ్గురు కుమారుల్లో చిన్నవాడైన కృష్ణప్రసాద్ చిన్నతనంలోనే పాఠశాలలో వాలీబాల్ పట్ల చూపుతున్న ఆసక్తిని చూసి పీఈటీ రాములు గుర్తించి ప్రోత్సహించాడు. దీంతో పాటు గురువులు, తల్లి, సోదరులు, గ్రామస్తుల ప్రోత్సాహంతో ఉన్నతస్థాయికి చేరుకుని పలువురికి ఆదర్శంగా నిలవడంతో పాటు తన గ్రామంలో వాలీబాల్ అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందిస్తున్నాడు. 1997లో జాతీయ స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికయి అక్కడి నుంచి జూనియర్ నేషనల్స్, జాతీయ పోటీలు, యూనివర్సిటీ పోటీలు, ప్రపంచ యూనివర్సిటీ పోటీలు, బీచ్‌వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నారు. 2014లో లెవల్–1 ఇంటర్నేషనల్ వాలీబాల్ కోచ్‌పూర్తి చేసిన ఆయన గత సంవత్సర కాలంగా తెలంగాణ రాష్ట్ర జట్టు కోచ్‌గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. రక్షణశాఖలో స్పోర్ట్స్ కోటాలో 2005లోనే ఉద్యోగం సంపాదించాడు. నూతనంగా ఏర్పాటైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వాలీబాల్ అభివృద్ధికి నా వంతు సహకారాన్ని అందిస్తానని కృష్ణప్రసాద్ అంటున్నాడు.

కరాటేలో వేల మందికి శిక్షణ...

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న శ్రీనుబాబు





సాధన చేస్తున్న శ్రీనుబాబు

నర్సంపేట: కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సంపాదించుకున్నాడు..విధుల్లో చేరి పది సంవత్సరాల పాటు విధి నిర్వహణ చేపట్టాడు..కరాటేపై ఉన్న మమకారం ఉద్యోగాన్ని వదిలేలా చేసింది. 2000 సంవత్సరంలో ఉద్యోగం వదిలి కరాటే బాటపట్టాడు. నాటి నుంచి వేలమందికి శిక్షణ ఇస్తూ అనేక పతకాలు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాడు పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ రచ్చ శ్రీనుబాబు. పట్టణానికి చెందిన శ్రీనుబాబు1981లో కరాటే నేర్చుకున్నాడు. 1984లో బుడోకాన్ ఇంటర్నేషనల్ నుంచి తొలిసారి బ్లాక్ బెల్ట్ సాధించాడు. కరాటేలో యువతీ, యువకులను తీర్చిదిద్ది బంగారు, వెండి, కాంస్య పథకాలను సంపాదించే విధంగా తయారు చేసి తన కంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఆసియా లెవల్ పోటీల్లో రెఫరీగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు సాధిస్తున్నాడు. ప్రస్తుతం మిట్సుకాయా కాయ్ షిటోరియో కరాటే సంస్థకు తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇన్‌స్ట్రక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.

జిల్లాలో కానరాని 'ధ్యాన్‌చంద్' వారసులు

వరంగల్‌స్పోర్ట్స్: ఆయన భారత క్రీడాలోకానికి దిక్సూచి. నాలుగు సార్లు ఒలంపిక్స్‌లో పతకాలను సాధించిన విశ్వవిజేత. భారత్ గర్వించదగ్గ క్రీడా దిగ్గజం అతనే హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్‌చంద్. జాతీయ క్రీడా దినోత్సవం క్రీడాకారులకు ఒక పండుగ రోజు. భారతరత్న, హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ పుట్టిన రోజును (ఆగస్టు 29) దేశంలో క్రీడాదినోత్సవంగా జరుపుకుంటున్నారు.

డీఎస్ఏ నిర్లక్ష్యం: జాతీయ క్రీడా హాకీ పట్ల డీఎస్ఏ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. అర్జున పిచ్చయ్య, ద్రోణాచార్య అవార్డు నాగపురి రమేష్ లాంటి అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన వరంగల్‌లో జాతీయస్థాయిలో రాణిస్తున్న హాకీ క్రీడాకారులు లేకపోవడం విశేషం. వరంగల్ జిల్లాలో ద్యాన్‌చంద్ వారుసులమని గర్వంగా చెప్పుకునే ఒక్కరిని తయారుచేయడంలో డీఎస్ఏ పూర్తిగా విఫలమైంది.

టోర్నమెంట్ల నిర్వాహణ శూన్యం..

డీఎస్ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్‌లు నిర్వహించిన దాఖలాలు కనిపించడం లేవు. తూతూ మంత్రంగా జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించినట్లు పత్రిక ప్రకటనలు ఇచ్చుకున్నాయే తప్పా.. చెప్పుకో దగ్గ కృషి చేయలేదనే తెలుస్తుంది.

హాకీ కోచ్ లేదు: డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీలో షటిల్, టెన్నిస్, క్రికెట్, స్విమ్మింగ్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ కోచ్‌లు ఉన్నారు. కానీ హాకీ కోచ్ లేకపోవడం పట్ల హాకీకి డీఎస్ఏ ఇస్తున్న ప్రాధాన్యత అర్థమవుతుంది. కోచ్ లేనప్పుటికీ స్వంతంగా ప్రాక్టీస్ చేసే క్రీడాకారులకు సరైన మైదానం సైతం ఏర్పాటు చేయడంలో డీఎస్ఏ నిర్లక్ష్యం బాహాటంగానే కనిపిస్తుంది.

క్రీడా పోటీలను నిర్వహిస్తున్నాం...



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు జేఎన్ఎస్‌లో జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్, హాకీ, షటిల్ పోటీలను నిర్వహిస్తున్నాం. వరంగల్ డీఎస్ఏలో హాకీ కోచ్ ఉన్నట్టుగా రికార్డుల్లోనే లేవు. నాకు తెలిసి గత దశాబ్దకాలంగా హాకీ కోచ్ లేడు. ఆ స్థాయిలో హాకీ టీంలు కూడా జిల్లాలో లేవనే చెప్పాలి.

– ధనలక్ష్మి, డీవైఎస్ఓ